Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 248 పేజీలు 8 వెల : 5 ఫిబ్రవరి 12 బుధవారం 2025





# ‘పెద్దిరెడ్డి’ కేంద్రంగా రాజకీయాలు..!?

**ఉత్తేజిత ప్రతినిధి :**



మాజీ మంత్రి, వైకాపా ఎమ్మెల్యే ‘పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి’ కేంద్రంగా రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. ఆయన అటవీభూములను ఆక్రమించారని, రెవిన్యూ దస్త్రాలను దగ్ధం చేశారని, గనుల్లో అవినీతికి, అక్రమాలకు పాల్పడ్డారని ప్రముఖ దినపత్రిక ‘ఈనాడు’ పుం:ఖాను పుం:ఖాలుగా వార్తలు రాస్తోంది. మరోవైపు ఆయన అధికారంలో ఉన్నప్పుడు తమపై దాడులు చేశారని, ఆయన అక్రమాలు అన్నీ ఇన్నీ కావని ‘పుంగనూరు’కు చెందిన ‘టిడిపి’ కార్యకర్తలు ‘తెలుగుదేశం’ పార్టీ కార్యాలయంలో ఫిర్యాదులు మీద ఫిర్యాదులు చేస్తున్నారు. అయితే..ఆయనపై ఎన్ని ఫిర్యాదులు, ఆరోపణలు వచ్చినా..ముఖ్యమంత్రి ‘చంద్రబాబునాయుడు’ ఆయనపై చర్యలు తీసుకోవడానికి సంసిద్ధంగా లేరు. ఆయనపై ఏదో నామమాత్రపు విచారణ జరిపిస్తున్నారు. వందల కొద్ది అటవీ భూములను ‘పెద్దిరెడ్డి’ ఆయన కుటుంబం కొట్టేస్తే..అటు కేంద్ర అటవీశాఖ కూడా స్పందించడం లేదు. ఇటు రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించాల్సిన రీతిలో స్పందించడం లేదు. అదే సమయంలో అటవీశాఖ మంత్రిగా ఉన్న ‘పవన్‌కళ్యాణ్’ కూడా ఈ విషయంపై మౌనం వహిస్తున్నారు. అసలు ఎందుకు ‘పెద్దిరెడ్డి’ అవినీతిపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలేదో..? ఆయనపై చర్యలు తీసుకుంటే..వచ్చే నష్టం ఏమిటో తెలియక పార్టీ నేతలు బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. కొందరు నేతలు అయితే..‘చంద్రబాబునాయుడు’కు ‘పెద్దిరెడ్డి’కి ఉన్న ఒప్పందం వల్లే ఆయనపై ఈగవాలడం లేదని గుసగుసలాడుతున్నారు. మరోపక్క టిడిపిని సమర్థించే మీడియా ‘చంద్రబాబు’పై విరుచుకుపడుతోంది. ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..? ‘టిడిపి’ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయన చేసిన అరాచకాలను ‘చంద్రబాబు’ మరిచిపోయారా..? ఇలా అయితే..ఎలా..? అంటూ కొందరు.. మరికొందరు అయితే..ఆయన ఇచ్చిన సొమ్ములకు ఆశపడి..ఆయనను వదిలేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. స్వయంగా ‘చంద్రబాబు’ను వేధించినా. .ఆయనపై చర్యలు ఉండవా..? ఎందుకు ఈ విధంగా జరుగుతోందని ప్రతి ఒక్కరూ ప్రశ్నించుకుంటున్నారు. అయితే.. ‘చంద్రబాబు’ ఆయనపై చర్యలు తీసుకుంటే..ఆయన ‘బిజెపి’లోకి వెళతారని, అందుకే ఆయనకు ‘బిజెపి’ రక్షణ లేకుండా చేయడానికే వ్యూహాత్మకంగా ‘చంద్రబాబు’ వ్యవహరిస్తున్నారని



కొందరు అంటున్నారు. అయితే ఇది అంతగా అతకడం లేదు. అయితే..‘పెద్దిరెడ్డి’ లక్ష్యంగా రాజకీయాలు జరుగుతున్నాయని స్పష్టమవుతోంది. ‘చంద్రబాబు’ ఆయన విషయంలో మెతకగా వ్యవహరించడానికి ‘బిజెపి’నే కారణం కావచ్చు. ఆయనను ‘వైకాపా’ నుంచి బయటకు తెస్తే..‘జగన్’ బలహీనమవుతారనే భావన ‘చంద్రబాబు’లో ఉన్నట్లుంది. అందుకే ‘పుంగనూరు’కు చెందిన ‘రామచంద్రయాదవ్’ను కేంద్రహోంమంత్రి వద్దకు పంపారనే ప్రచారం సాగుతోంది. మామూలుగా అయితే..‘రామచంద్రయాదవ్’ స్థాయికి ఆయనకు హోంమంత్రి ‘అమిత్‌షా’ అపాయింట్‌మెంట్ దొరకదు. కానీ..ఆయన హోంమంత్రిని కలవడం వెనుక టిడిపి పెద్దలు ఉన్నారనే ప్రచారం ఉంది. ఆయనపై ఫిర్యాదు చేయంచడానికే.. ‘రామచంద్రయాదవ్’ను ఢిల్లీకి పంపించారా..? అనే అనుమానాలు ఉన్నాయి. మరోవైపు వైకాపా నుంచి పలువురు రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తారనే ప్రచారం వైకాపాలో కలకలం రేగుతోంది. వారంతా మూకమ్ముడిగా ‘పెద్దిరెడ్డి’ నాయకత్వంలో బయటకు వస్తారని, దాంతో ‘జగన్’ పని అయిపోతుందనే అంచనాలతోనే ‘పెద్దిరెడ్డి’పై చర్యలు లేవని మరి కొందరు అంచనా వేస్తున్నారు. మొత్తం మీద..‘పెద్దిరెడ్డి’ వ్యవహారం ఏమిటో..తెలియక టిడిపిలో గందరగోళ పరిస్థితి నెలకొంటోంది.

**అడవి దొంగకు రక్షణ కల్పిస్తారా..?**

**కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడతారా..?**

**‘బాబు’పై విరుచుకుపడుతోన్న ‘టిడిపి’ సోషల్‌మీడియా..!**

**హోంమంత్రి అమిత్‌షాను కలిసిన ‘రామచంద్రయాదవ్’..!**

**పెద్దిరెడ్డి’ విషయంలో ఏమి జరుగుతోంది..?**

**వైకాపాకు ‘పెద్దిరెడ్డి’ రాజీనామా చేస్తారా..?**



## పాతబస్తీలో మెట్రో విస్తరణ ఆపాలి

**పురాతన కట్టడాలకు ప్రమాదమంటూ వ్యాజ్యం**

**17కు విచారణ వాయిదా వేసిన హైకోర్టు**

హైదరాబాద్: మెట్రో రైలు విస్తరణపై తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. పాతబస్తీలో మెట్రో విస్తరణ వల్ల పురాతన కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూఎఫ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. తెలంగాణ సీఎస్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, మెట్రో రైలు ఎండీ, వక్ఫ్ బోర్డు సీఈవోను పిటిషనర్ ప్రతివాదులుగా చేర్చారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై ఏపీడబ్ల్యూఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. పలు చారిత్రక కట్టడాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని పిటిషన్‌లో పేర్కొంది. తెలంగాణ హెరిటేజ్ యాక్ట్-2017 ప్రకారం చారిత్రక కట్టడాలను పరిరక్షించాల్సి ఉందని.. పాతబస్తీలో మెట్రోమార్గం సమీపాన చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, పురాణాహవేలీ, మొఘల్‌పుర సమాధుల వంటి చారిత్రక కట్టడాలు ఉన్నాయని వివరించింది. మెట్రోరైలు నిర్మాణం వల్ల ఆ కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొంది. మెట్రో డిజైన్‌ను హైకోర్టు లేదా నిపుణుల బృందం ఆమోదించిన తర్వాత ముందుకు వెళ్లాలని కోరింది. అప్పటి వరకు మెట్రో నిర్మాణ పనులు నిలిపివేయాలని హైకోర్టుకు ఏపీడబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి చేసింది.

## వైకాపా హయాంలో భారీగా మద్యం అక్రమాలు




**విజిలెన్స్ విచారణలో అన్నీ బయటపడతాయి**

**మద్యం డిపోలను తాకట్టుపెట్టి 25వేల కోట్లు అప్పు**

**అందులో 12వేల కోట్లు చెల్లింపులు చేశాం**

**మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చాం**

**ధరల పెంపు స్వల్పంగానే చేపట్టాం**

**ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి**

# సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే లక్ష్యం


**సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం**

**అందరూ కష్టించి ముందుకు సాగడం మన కర్తవ్యం**

**అధికారులతో సిఎం చంద్రబాబు స్పష్టీకరణ**

అమరావతి: సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. తను, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ఎన్‌డిఎ లక్ష్యం ఇదేనని అన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ‘గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుకబడిపోయాం. నెమ్మదిగా ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం. ఆరు నెలల పాలనలో 12.94 శాతం వృద్ధి రేటు కనపడింది. ఫైళ్ల పరిశీలనలో వేగం పెంచాలి. వచ్చిన సమస్యలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి. సమస్యలను పరిష్కరించి నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఇదేదో కొంతమందిని ఎత్తిచూపడం కాదు.. వ్యవస్థ మెరుగుపడాలి. రేపటికి మన ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతోంది. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనను ప్రజలు అంగీకరించలేదు. మనపై విశ్వాసం పెట్టుకుని భారీ మద్దతు ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడల్లా ఏదో ఒక సవాల్ ఉండేది. ఒకట్రెండు కాదు.. ఇన్ని సవాళ్లు

మిగతా 2లో






## రాష్ట్రంలో ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలి

**అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి**




## తమిళనాడు కేరళల్లో పవన్ పర్యటన

ఆలయ సందర్శనతో
సనాతన ధర్మ పోరాటం
పవన్ నిర్ణయంతో
రాజకీయంగా సర్వత్రా ఆసక్తి

## మెడికల్ పిజిలో స్థానిక కోటా వ్యవహారం

**న్యూఢిల్లీ:** పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటాపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అందుకు సుప్రీం కోర్టు ధర్మాసనం అనుమతించింది. పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదంటూ ఇటీవల జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తమ పిటీషన్‌పై విచారణను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. దాంతో విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలంటే.. ముందు తాము విచారణ



**హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేసిన తెలంగాణ ప్రభుత్వం విచారణ చేపడతామన్న ధర్మసనం.... కేసు ఎప్రిల్ 4కు వాయిదా**


చేపడతామని జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ క్రమంలో తదుపరి విచారణ ఏప్రిల్ 4వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆర్టికల్ 371(డి) అనుసరించి.. ఆంధ్రప్రదేశ్‌లో ఎంబీబిఎస్ చేసిన విద్యార్థులకూ పీజీలో స్థానికత కోటాలో సీట్లు కేటాయించాలంటూ దాదాపు 100 మంది జూనియర్ వైద్యులు హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ చట్టం ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా వర్తిస్తుందని తెలంగాణ హైకోర్టు పేర్కొంది.

# వైకాపా హయాంలో భారీగా మద్యం అక్రమాలు



**అమరావతి:** జగన్ ప్రభుత్వం మద్యం డిపోలను తాకట్టు పెట్టి తెచ్చిన అప్పుల్లో రూ.12వేల కోట్లు చెల్లింపులు చేశామని, మరో రూ.13వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. 'వైకాపా హయాంలో పెద్ద ఎత్తున మద్యం అక్రమాలు జరిగాయి. జగన్ ప్రభుత్వం చేసిన తప్పుల్ని ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ వస్తున్నాం.గతంలో నకిలీ బ్రాండ్లతో రాష్ట్రంలో మద్యం విక్రయాలు జరిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 150 కొత్త మద్యం బ్రాండ్లను విక్రయిస్తున్నాం అని అన్నారు. మద్యం నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడేది లేదు. అన్ని రకాల తనిఖీలు చేశాకే రాష్ట్రంలో మద్యం విక్రయాలు చేస్తున్నాం. ప్రస్తుతం ఏఈఆర్టీ ద్వారా బాటిల్‌కు రూ.10 పెంచాం. ఈ పెంపు ద్వారా ప్రభుత్వానికి రూ.100 కోట్ల నుంచి రూ.150కోట్ల వరకు ఆదాయం వస్తుంది. అదే సమయంలో రిటైలర్లకూ మార్జిన్ పెరుగుతుంది. త్వరలో నవోదయం కార్యక్రమం ద్వారా అక్రమ మద్యాన్ని అరికడతాం అని కొల్లు రవీంద్ర తెలిపారు. మద్యం ధరల పెంపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు.. ఈ మధ్య కాలంలో మద్యం విషయంలో వైఎస్ జగన్ ఏమీ చేశాడో అందరు చూశారని ఆయన గుర్తు చేశారు. తాము మద్యం పాలసీపై పారదర్శకంగా ముందుకు వెళ్తున్నామన్నారు. మంగళవారం అమరావతిలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ధరలు పెంచడానికి అనేక రకాల మద్యాన్ని తీసుకు వచ్చారని చెప్పారు. గతంలో పనికి మాలిన చెత్త మద్యాన్ని విక్రయించారని ఆయన విమర్శించారు. తాము మాత్రం రిటైలర్ మార్జిన్ 15 శాతం ఉండాలని భావించామన్నారు. తాము ప్రతి బాటిల్‌పై రూ. 10 మాత్రమే పెంచామన్నారు. గత మద్యం అక్రమాలపై విచారణ జరుగుతోందని.. అవన్నీ బయటికి వస్తాయని భయపడుతున్నారని చెప్పారు.ఇక కల్లు గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించామని వివరించారు. బీసీలకు అన్యాయం చేస్తున్నారని.. అందులోభాగంగా కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకోవాలని చూశారని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం150 కొత్త బ్రాండ్లు తెచ్చామన్నారు. ఏ మద్యం కావాలో వారే.. ఇండెంట్ పెట్టుకొంటారని వివరించారు. గతంలో మద్యం సిండికేట్ చేసి విక్రయాలు జరిపింది వైఎస్ జగనేనని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర గుర్తు చేశారు. డిస్టలరీలపై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు. బెల్ట్ షాపులనేవి లేవని చెప్పారు. ఓ వేళ బెల్ట్ షాపులు నిర్వహిస్తే మాత్రం కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ప్రభుత్వం మద్యం తాకట్టు పెట్టి రూ. 25 వేల కోట్లు అప్పు తెచ్చారని.. అందుకు సంబంధించిన ఇంకా రూ.13 వేల కోట్లు అప్పు చెల్లించాల్సి ఉందన్నారు.

# సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే లక్ష్యం



ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకే ప్రజలు అధికార మిచ్చారు. పాలనా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేశాం. స్వర్ణాంధ్ర-2047 ద్వారా లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. 15 శాతం వృద్ధిరేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలి. అప్పులు కూడా తీర్చాల్సిన అవసరముంది. వనరులవే.. అధికారులూ వాళ్లే.. కానీ వృద్ధిలో వ్యత్యాసం రావాలంటే కార్యదక్షత కావాలని చంద్రబాబు అన్నారు. మంత్రులు, కార్యదర్శులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి 5 నిముషాలు ముందుగానే వచ్చిన చంద్రబాబు మీటింగ్‌కు మంత్రులు, కార్యదర్శులు సరైన సమయానికి రాకపోవడంతో సీఎం సీరియస్ అయ్యారు. వారి కోసం 10 నిముషాల సేపు ఐదో బ్లాక్ లో వేచి ఉన్నారు. సమావేశాలకు సైతం సమయం పాటించకపోవటంపై సీఎం అందరికీ క్లాస్ తీసుకున్నారు. ఇక నుంచి ఈ తరహా వ్యవహారాలను సహించబోమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ వర్క్ చేస్తూనే సమయ పాలన కూడా చేయాలని మంత్రులు, అధికారులకు సూచించారు.

## రాష్ట్రంలో ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలి

హైదరాబాద్: రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా, ఇసుక అక్రమాల నిరోధంపై సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా ప్రభుత్వం కార్యాచరణకు దిగింది. రాష్ట్రంలో ఇసుక లబ్దిని సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం తెలంగాణ సచివాలయంలో మైనింగ్ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లతో సి.ఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సరిపడ ఇసుక అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆమె కలెక్టర్లను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఇసుక రీచ్‌లు, స్టాక్‌యార్డులను భౌతికంగా తనిఖీ చేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. తనిఖీలు నిర్వహించే బృందాలలో ఖీఆక్ష, ఆఃూఖ స్థాయి అధికారి ఉండాలన్నారు. అధికారులు స్టాక్‌యార్డులు, ఇసుక రీచ్‌ల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్‌లతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా తనిఖీ చేయాలన్నారు. ఃూష్ట్రంలోని ప్రధాన ఇసుక మార్కెట్లకు వెళ్లే రహదారులను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. పోలీసు, రవాణా శాఖ అధికారులతో రోడ్డు పెట్రోలింగ్ లు నిర్వహించాలని, తనిఖీల కోసం సంబంధిత శాఖలతో జాయింట్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. రీచ్‌లు, స్టాక్‌యార్డుల నుండి అనధికారికంగా ఇసుకను తరలించకుండా 24 గంటలు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ఏమాత్రం అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి జితేందర్, ఇంటెలిజెన్స్ డిజి బి.శివధర్ రెడ్డి, ఎడిజిపి మహేష్ భగవత్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, డిఎంజి శశాంక, టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్ ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## తమిళనాడు కేరళలల్లో పవన్ పర్యటన

**అమరావతి:** ఎపిలో రాజకీయపరిణామాలు వేగంగా చోటుచేసుకుంటున్నాయి. ప్రజారాజ్యం జనసేనగా రూపాంతరం చెందిందని నటుడు చిరంజీవి చెప్పడం ద్వారా ప్రత్యక్షంగా ఇక తనమద్దతు జనసేనకే అని చెప్పకనే చెప్పారు. అంటే తన అనుయాయులు అంతా పవన్ వెంట నడవాలని ఓ రకంగా ఆదేశించినట్లే. అయితే ప్రజారాజ్యాన్ని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే.. జనసేనను బిజెపిలో విలీనం చేస్తారా అని వైకాపా నేత అంబటి రాంబాబు సెటైర్లు విసిరారు. ఈ క్రమంలో కూటమి భాగస్వామిగా ఉన్న బిజెపి ఇప్పుడు దక్షిణాదిపై మరోమారు దృష్టి సారించింది. కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన నేత పవన్ కళ్యాణ్ బిజెపికి ఆశాకిరణంలా కనిపిస్తున్నారు. సనాతన ధర్మంపై ఇటీవల తిరుమల లడ్డూ సందర్భంగా గట్టిగా స్పందించిన పవన్, చిలుకూరు బాలాజీ ఆలయ పూజారి రంగరాజన్‌పైనా దాడిని తీవ్రంగా తప్పుపట్టారు. సనాతన ధర్మపరిరక్షకు సంబంధించి పవన్ మరోమారు ముందుకు కదల బోతున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ 'సనాతన ధర్మ పరిరక్షణ' పర్యటనకు ముహూర్తం ఖరారైంది.

ఆయన ఈ నెల 12వ తేది నుంచి కేరళ, తమిళనాడులో సనాతన ధర్మ బాట పట్టనున్నారు. మాఘపౌర్ణమిని పురస్కరించుకుని ఆయన ఆలయాలబాట పట్టనున్నారని సమాచారం. చిరంజీవితో పోలిస్తే పవన్‌కు మాస్ ఫుల్లింగ్ ఎక్కువే. ఆ రెండు రాష్ట్రాల్లో నాలుగు రోజులు పాటు వివిధ దేవాలయాలను సందర్శిస్తారు. మొదట కేరళలోని అనంత పద్మనాభ స్వామి ఆలయానికి వెళ్తారు. అక్కడి నుంచి తమిళనాడు లోని మధుర మీనాక్షి, శ్రీపరుశరామస్వామి, అగస్త్య జీవ సమాధి, కుంభేశ్వర దేవాలయం, స్వామిమలైయ్, తిరుత్తై సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకుంటారు. ఈ ధర్మ ప్రచార యాత్రలో పవన్ ఎక్కువ శాతం తమిళనాడు పైన మాత్రమే దృష్టి సారించినట్టు కనిపిస్తోంది. ఆ రాష్ట్రంలోనూ పట్టు సాధించాలని సకల ప్రయత్నాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ కూటమిలో ఉన్న జనసేనను పావుగా రంగంలోకి దించుతోందా అన్న అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే, తమిళనాడులో వచ్చే ఏదాది ఎన్నికలు జరగాల్సి ఉంది. అక్కడ దశాబ్దాలుగా ప్రజల్లో పాతుకుపోయిన డిఎంకె, అన్నా డిఎంకె పార్టీలకు ఏ జాతీయ పార్టీ అడ్డుకట్ట వేయలేక పోతోంది. పూర్తిగా భాష, ప్రాంతీయతకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే తమిళ ప్రజలు ఇతర పార్టీల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. అయితే, వివిధ రాష్ట్రాల్లో రకరకాల ఎత్తుగడలతో అధికార పీఠాలపై దండయాత్ర సాగిస్తున్న బిజెపి తమిళనాడులోనూ పాగా వేయడానికి శాయశక్తులు ఒడ్డుతోంది. ప్రధానమంత్రి కూడా ఆ రాష్ట్రంలో పర్యటనలు జరపడం దీనికి ఒక నిదర్శనం. అక్కడ రానున్న ఎన్నికలలో ఎలాగైనా జండా పాతడానికి కమలదళం ఉవ్విళ్లూరుతోంది. అందులో పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో తమతో కలిసి వచ్చే పార్టీలైన తెలుగుదేశం, జనసేనలను వాడుకోవడానికి భాజపా అధినాయకత్వం వ్యూహ రచన చేస్తోంది. అందులో భాగంగానే పవన్ కల్యాణ్ ద్వారా తమిళనాడు రాష్ట్రంలో ధర్మ ప్రచారానికి 'క్లాప్' కొట్టిందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ఈ తెర వెనుక రాజకీయ రహస్యం ఎలా ఉన్నా జనసేన క్యాడర్ మాత్రం పవన్ వెంట నడిచేందుకు సిద్దంగా ఉన్నారు. చిరంజీవి అభిమానులు కూడా ఇప్పుడు తోడు కానున్నారు. పాతతరం ప్రజారాజ్యం నేతలుకూడా జతకలిసే అవకా శాలు లేకపోలేదు. ఆంధ్రప్రదేశ్ లో గత ఏడాది శాసన సభ ఎన్ని కలు పూర్తయ్యే వరకూ విప్లవ నేత 'చేగువేరా' భావాలను మాత్రమే అనుసరించిన పవన్, మంత్రి అయ్యాక ఒక్కసారిగా సనాతన ధర్మాన్ని ఎత్తుకోవడమే భాజపాతో అంటకాగుతున్నారనడానికి నిదర్శనంగా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## జగన్ లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలి

**న్యూఢిల్లీ:** వైకాపా హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలని అనకాపల్లి భాజపా ఎంపీ సీఎం రమేశ్ డిమాండ్ చేశారు. మద్యం అంశంపై లోక్‌సభ జీరో అవర్‌లో సీఎం రమేశ్ ప్రస్తావించారు. వైకాపా హయాంలో దిల్లీని మించిన లిక్కర్ స్కామ్ జరిగిందని ఆరోపించారు. దిల్లీ లిక్కర్ స్కామ్‌తో పోలిస్తే జగన్ స్కామ్ పదిరెట్లు పెద్దదన్నారు. '201924 మధ్య ఏపీలో మద్యం విధానం మార్చారు. మద్యాన్ని ప్రైవేటు షాపుల నుంచి ప్రభుత్వ దుకాణాలకు అప్పగించారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్లకు పైగా మద్యం అమ్మకాలు జరిగాయి. ఐదేళ్ల పాటు మద్యం లావా దేవీలు నగదుతోనే జరిగాయి. మద్యం షాపుల సిబ్బందినీ ఒప్పంద పద్ధతిలోనే నియమించారు. రూ.2,500 కోట్ల దిల్లీ లిక్కర్ స్కామ్ కంటే ఏపీలో పదిరెట్లు పెద్ద స్కామ్ జరిగింది' అని సీఎం రమేశ్ ఆరోపించారు.

## గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**అమరావతి:** గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు. అరకు కాఫీతో సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో నెం.3ని తీసుకురావడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా

కృషి చేశామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయ్యిందని.. దాని పునరుద్ధరణకు తాము కృషి చేస్తామని వివరించారు. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం తమకు ఏమాత్రం లేదని తేల్చిచెప్పారు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. అనవసరమైన అపోహలతో ఆందోళన చెందవద్దని గిరిజన సోదరులను కోరుతున్నానని అన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న మీ అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# రోడ్డుప్రమాదంలో మృతుల సంఖ్య 8కి చేరిక

హైదరాబాద్ :ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాకు వెళ్లిన కొందరు తెలుగు యాత్రికులు తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య 8కి చేరింది. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని.. గాయపడిన వ్యక్తి కుటుంబానికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టింది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పుర్‌లో జరిగిన ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతులను హైదరాబాద్‌లోని నాచారం వాసులుగా గుర్తించారు. జబల్‌పుర్‌లోని సిహోరా సమీపంలో మంగళవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సిమెంట్ లోడ్‌తో వెళ్తోన్న లారీ హైవే పైకి రాంగ్ రూట్‌లో రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మినీ బస్సులో చిక్కుకున్న మరికొందరు యాత్రికులను స్థానికులు కాపాడి బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. క్షతగాత్రులను సిహోరా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.

ప్రమాదానికి గురైన వాహనం నంబరును గుర్తించారు. మినీ బస్సు రిజిస్ట్రేషన్ ఆధారంగా ప్రమాదానికి గురైన వారు ఏపీ వాసులు అయి ఉంటారని తొలుత పోలీసులు భావించారు. తర్వాత మృతదేహాల వద్ద దొరికిన ఆధారాలతో మృతులను నాచారం వాసులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

## పార్లమెంటులో మరో ఆరు భాషలకు అనువాదం

**న్యూఢిల్లీ:** బోడో, డోగ్రీ, మైథిలి, మణిపురి, ఉర్దూ, సంస్కృతంతో సహా ఆరు కొత్త భాషలకు అనువాద సేవలను పొడిగిస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మంగళవారం ప్రకటించారు.

ప్రస్తుతం హిందీ, ఇంగ్లీషుతోపాటు అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు వంటి ఈ పది భాషల్లో అనువాద సేవలు పార్లమెంటులో అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటుగా తాజాగా మరో కొత్త ఆరు భాషలు బోడో, డోగ్రీ, మైథిలీ, మణిపురి, ఉర్దూ, సంస్కృతంలను అనువాద సేవల్లోకి చేర్చినట్లు ఆయన పేర్కొన్నారు. మానవ వనరులు అందుబాటులోకి వచ్చినందున అదనంగా 16 భాషలను ఏకకాలంలో అనువాదాలను అందించడానికి తాము ప్రయత్నిస్తున్నామని స్పీకర్ ఈ సందర్భంగా చెప్పారు. ఃూగా, 'భారత పార్లమెంట్ వ్యవస్థ అనేది ప్రజాస్వామ్యం ఆధారంగా ఉంటుంది. అందువల్ల చాలా భాషలలో అనువాదాలను అందించే అవకాశం ఉంది. భారతదేశంలో 22 భాషల్లో ఈ ప్రయత్నం చేస్తున్నామని నేను ప్రపంచస్థాయి వేదికలపై మాట్లాడినప్పుడు అందరూ నన్ను ప్రశంసించారు. అధికారికంగా గుర్తింపు పొందిన 22 భాషల ఉనికిని కాపాడడమే లక్ష్యంగా పెట్టుకున్నామని' స్పీకర్ చెప్పారు. అయితే స్పీకర్ ప్రకటనపై డిఎంకె ఎంపి దయానిధి మారన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. '2011 సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా కేవలం 73 వేల మందే సంస్కృతం మాట్లాడుతున్నారు. మీ ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాల వల్ల పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఎందుకు వృథా చేస్తారు?' అని మారన్ వాదించారు. మారన్ వ్యాఖ్యలపై లోక్‌సభ స్పీకర్ స్పందించారు. మీరు ఏ దేశంలో నివశిస్తున్నారు అని దయానిధి మారన్‌ను తిరిగి స్పీకర్ ప్రశ్నించారు. ఇది భారతదేశం. ఈ దేశం మూల భాష సంస్కృతం. అందుకే మేము సంస్కృతం మాత్రమే కాకుండా 22 భాషలను ప్రస్తావించాము. ఇన్ని భాషలతో కాకుండా.. మీకు కేవలం సంస్కృతంతోనే ఎందుకు సమస్య వచ్చింది? అని స్పీకర్ మారన్‌ని ప్రశ్నించారు.

## రాజ్యాంగాన్ని ఉల్లంగించిన గవర్నర్ భల్లా

**న్యూఢిల్లీ:** మణిపూర్ గవర్నర్ అజరుకుమార్ భల్లా రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ ఎంపి జైరాం రమేష్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. నిర్దేశిత సమయంలో అసెంబ్లీ నిర్వహించడంలో గవర్నర్ నిర్లక్ష్యం చేశారని అన్నారు. వరుసగా రెండు శాసనసభ సమావేశాల మధ్య ఆరు నెలల కంటే ఎక్కువ గ్యాప్ ఉండకూడదని ఆదేశించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 174 (1)ని మణిపూర్ గవర్నర్ ఉల్లంఘించారని జైరాం రమేష్ ఆరోపించారు. ఫిబ్రవరి 10న ప్రారంభం కావాల్సిన 12వ మణిపూర్ శాసనసభ 7వ సెషన్‌ను రద్దు చేస్తున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి కె. మేఘజిత్ సింగ్ ఆదివారం విడుదల చేసిన నోటీసు పేర్కొంది. ఈ నోటీసు గవర్నర్ వైఫల్యం కనిపిస్తుందని జైరాం రమేష్ ఎక్స్‌పోస్టులో మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'రెండు అసెంబ్లీ సమావేశాల మధ్య గడువు ఆరు నెలల కంటే ఎక్కువ ఉండకూడదని రాజ్యాంగంలోని ఆర్టికల్ 174(1) పేర్కొంది.

## అసెంబ్లీకి రావాలంటే జంకుతున్న జగన్

**అమరావతి:** వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఏపీ అసెంబ్లీ అంటే భయమని అసెంబ్లీ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రతిపక్ష నాయకుడు హోదా ఇస్తేనే వస్తానని జగన్ అంటున్నారన్నారు. మంగళవారం జీవీ ఆంజనేయులు మీడియాతో మాట్లాడారు. 22, 23 తేదీల్లో ఈ నెలలో శాసన సభ్యులకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22వ తేదీన ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్, 23వ తేదీన మాజీ ఉపరాష్ట్రపతి ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు. ఎమ్మెల్యేలకు ఓరియంటేషన్ ఏర్పాటు చేసినందుకు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, సీఎం చంద్రబాబులకు దన్యవాదాలు తెలిపారు. అటెండెన్స్ విషయంలో విప్‌లు పూర్తి స్థాయి శ్రద్ధ పెట్టాలని నిర్ణయించామన్నారు. ప్రతిపక్ష నాయకుడు ప్రతిపక్షంలోకి రాలేకపోయారని చెప్పారు. అసెంబ్లీకి కూడా జగన్ రాలేదని చెప్పారు. అందుకే ప్రతిపక్ష, అధికార పార్టీ బాధ్యతలు రెండు విజయవంతంగా తామే నిర్వహిస్తామన్నారు. ఇంటిదగ్గర ఉండే ప్రశ్నలు వేస్తానని జగన్ అంటున్నారని...ఇలాంటి విధానం గతంలో ఎన్నడూ లేదని చెప్పారు. సభకు వస్తే సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రతిపక్ష నాయకుడికి ఇంగితం లేదని విమర్శించారు. గతంలో జగన్ టీడీపీ నుంచి ఒకరిద్దరిని వైసీపీలోకి తీసుకుంటే ప్రతిపక్ష హోదా పోతుందని అనలేదా అని నిలదీశారు. ఆయనకు ప్రజలే బుద్ధి చెప్పారని. సభకు రాని జగన్‌కు ప్రజలపై బాధ్యత లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు తమ ప్రశ్నలు 14వ తేదీలోగా పంపాలని కోరారు. శాసనసభకు రాకుండా ప్రజల సొమ్మును జీతాలుగా ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. జగన్, వైసీపీ నేతలకు ఆత్మాభిమానం లేదని విమర్శించారు. గౌరవ సభ మరింత గౌరవం పెంచేలా సభను నడిపిస్తామని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు.

## ఆఫీసుల్లో ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెంచాలి

అమరావతి: ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీసులో ఫైళ్లు క్లియరెన్సులో వేగం పెరగాలని, ఫైళ్లు ఎక్కడికక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయనేదానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని వాటిని తొలగించి ఫైళ్లు త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. ఫైళ్లలో ఆర్థిక, ఆర్థికేతర అనే రెండు రకాల ఫైళ్లుంటాయని, ఆర్థికేతర ఫైళ్ల పరిష్కారంలో ఫైళ్లు ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ఆర్థిక పరమైన ఫైళ్లు అయితే ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను సమీక్షించుకుని ఫైళ్లను త్వరితగతిన సమీక్షించాలన్నారు. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు తమ వద్ద ఫైళ్లను ఆరు నెలలు, ఏడాది వరకు ఉంచుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో సగటున మూడు రోజుల్లోనే ఫైళ్లు క్లియరెన్సు అవుతున్నాయని, మరికొన్ని శాఖల్లో ఫైళ్లు ఆలస్య అవుతున్నాయని ఆర్టీజీఎస్ సీఈవో దినేష్ కుమార్ వివరణ ఇచ్చారు. కాగా గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు. యాక్ట్ 1/70 మార్చే ఆలోచన ప్రభుత్వానికి లేదని, 1/70 యాక్ట్‌ను పరిరక్షిస్తామని, ఆదివాసి చట్టాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిరిజనులు ఆందోళన చెందవద్దని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు విషప్రచారం చేస్తూ.. అసత్యాలు చెప్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. గిరిజనులకు మెరుగైన సంక్షేమం అందిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. 5 ఏళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో జగన్ గిరిజనుల జీవితాలతో ఆడుకున్నారని, అటవీ ప్రాంతాలను గంజాయికి అడ్డాగా మార్చిన వైఎస్సార్‌సీపీ నేతలు గిరిజనుల ఉపాధికి గండి కొట్టారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చటంతో పాటు గిరిజనులకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకుంటోందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

## అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఓటమి కారణంగా పోటీ చేయడం లేదు

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమితో బీఆర్ఎస్ నేతలం నిరాశ, నిస్పృహలో ఉన్నామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కీలక కామెంట్స్ చేశారు. ఉన్న మాటే చెబుతున్నానుని.. దీనిలో దాపరికం ఏమీ లేదని చెప్పారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియాతో వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం లేదని చెప్పారు. ఓటరు నమోదు కార్యక్రమంలో తాము పాల్గొనలేదన్నారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో తప్పిదాలున్నాయన్నారు. గతంలో కూడా బీఆర్ఎస్ పోటీ చేయని సందర్భాలు ఉన్నాయని అన్నారు. మోదీ సర్కార్ వెంటనే దేశంలో జనాభా లెక్కింపు జరపాలని డిమాండ్ చేశారు. కులగణన నుంచి తప్పించుకోవటానికే మోదీ.. జనగణన చేయటంలేదని విమర్శించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు నుంచి తప్పించుకోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. డీ లిమిటేషన్ జరిగితే తెలంగాణలో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని చెప్పారు. 2026లో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని విభజన చట్టంలో ఉందని చెప్పుకొచ్చారు. 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు కోవిడ్ ప్రభావం వల్ల వాయిదా పడ్డాయన్నారు. గుడ్డి ఎద్దు చేనులో పడినట్లు.. మోదీ పాలన చేస్తున్నారని ఆక్షేపించారు. 2011లో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తుచేశారు. పేదలకు రేషన్ ఇవ్వటం ఇష్టంలేకనే జనాభా లెక్కలకు వెనకడుగు వేస్తున్నారని తెలిపారు. జనాభా లెక్కింపు జరిపితే కొత్తగా 10కోట్ల మందికి కొత్త రేషన్ కార్డులు వస్తాయని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

## రక్షణరంగంలో స్వావలంబనతో పాటు..ఎగుమతులు

బెంగళూరు:కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణరంగ ఉత్పత్తుల్లో భారత్ దూసుకుపోతోంది. మన దేశంలో కొత్త పరికరాల తయారీయే కాకుండా ప్రపంచం కోసం తయారుచేయాలనే పిలుపును అందిపుచ్చుకున్న రక్షణరంగం- అత్యాధునిక సామర్థ్యాలతో భావి సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంది. కర్ణాటకలో యలహంకలోని వైమానిక కేంద్రంలో జరుగుతోన్న 15వ ఏరో ఇండియా ప్రదర్శన వీటన్నింటికీ వేదికగా నిలిచింది. 2047 వైపు పురోగమిస్తోన్న భారత్.. వైమానిక రంగంలో స్వావలంబన, సాంకేతికంగా అధునాతన శక్తిగా ఆవిర్భవించేందుకు కట్టుబడి ఉంది. ఇంటిలిజెన్స్, నిఘా, లాజిస్టిక్స్‌లో మన సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడంతో మిలిటరీ ఆపరేషన్‌లలో కీలకపాత్ర పోషించడానికి వీలు కలగనుంది. అలాగే తర్వాత తరం యుద్ధ హెలికాప్టర్లు, ఏఐ ఆధారిత డ్రోన్లను అభివృద్ధి చేయడం వల్ల మన సామర్థ్యం మరింత మెరుగుపడనుంది. ఆర్మీ ఏవియేషన్

కార్ప్స్ నారీశక్తికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. పలు కీలక పోస్టుల్లోకి మహిళా అధికారులను తీసుకుంటోంది. దీంతో స్త్రీ, పురుషులు అనే తేడా లేకుండా మిలిటరీ ఆపరేషన్లలో నారీమణులు కీలకంగా వ్యవహరించేందుకు దోహదం చేయనుంది. ఆ దిశగా 2022లో మిలిటరీ పైలట్లుగా చేరిన వారిలో మేజర్ అభిలాషా బారక్.. ప్రతిష్ఠాత్మక సిల్వర్ చీతా ట్రోఫీని దక్కించుకున్నారు. కంబాట్ ఆర్మీ ఏవియేషన్ ట్రైనింగ్ స్కూల్‌లో శిక్షణలో భాగంగా అద్భుతమైన ప్రతిభ చూపినవారికి దీనిని అందిస్తారు. ప్రస్తుతం ఆర్మీ ఏవియేషన్ కార్ప్స్‌లో 13 మంది మహిళలు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నారు. రిమోట్లీ పైలటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్ ఆపరేషన్లలో 8 మంది, వివిధ ఆర్మీ ఏవియేషన్ స్క్వాడ్రన్‌లలో 9 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. అలాగే యుద్ధరంగంలోనూ వారిని మోహరిస్తున్నారు. వారి సామర్థ్యాన్ని గుర్తించిన భారత సైన్యం.. మహిళా అధికారులకు సాధికారత కల్పించడానికి కట్టుబడి ఉంది.

# 100 కోట్లకు పైగా దానం చేసిన వ్యాపారవేత్త..

## మనవడి చేతిలో దారుణ హత్య




ప్రముఖ పారిశ్రామికవేత్త వెలమాటి చంద్రశేఖర జనార్ధనరావును మనవడే హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆస్తి కోసం ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసులు నిర్ధారించారు. డ్రగ్స్‌కు బానిసైన మనవడు కీర్తితేజ.. ఆస్తి కోసం దారుణానికి ఒడిగట్టినట్లు భావిస్తున్నారు. కాగా, వెలమాటి తన సంపదలో చాలా వరకు దానాలు చేశారు. దాదాపు రూ.100 కోట్లకుపైగా ఆయన విరాళాలుగా అందజేశారు. తెలుగు రాష్ట్రాల్లో మొదటి తరం పారిశ్రామిక వేత్తలలో ఒకరైన వెలిజ గ్రూపు సంస్థల అధినేత వెలమాటి చంద్రశేఖర జనార్ధన రావు దారుణ హత్యకు గురయ్యారు.

గురువారం ( ఫిబ్రవరి 6) రాత్రి హైదరాబాద్ బేగంపేటలోని తన నివాసంలో ఆయన్ను హత్య చేశారు. సొంత మనవడే ఆయన్ను దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. జనార్ధనరావు మనవడు కిలారు కీర్తితేజ (కూతురు సరోజినిదేవి కుమారుడు), అత్యంత కిరాతకంగా 73 సార్లు కత్తితో పొడిచి హత్య చేసి అక్కడ్నుంచి పరారయ్యాడు. ఈ మేరకు నిందితుడు కీర్తితేజను పంజాగుట్ట బీమా జ్యువెల్లర్స్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

గత కొంత కాలంగా ఆస్తి కోసం మనవడు తాతతో గొడవ పడుతున్నాడు. దీంతో జనార్ధనరావు తన మనవడు కీర్తితేజ పేరిట రూ.4 కోట్ల షేర్లను బదిలీ చేశారు. జనార్ధనరావు కుమార్తె సరోజినీదేవికి భర్తతో విభేదాలు రావడంతో తండ్రి వద్దే ఉంటుంది. ఆమె కుమారుడు కిలారు కీర్తితేజ తల్లిదండ్రులతో కాకుండా వేరుగా ఉంటున్నాడు. డ్రగ్స్‌కు అలవాటుపడిన కీర్తితేజ.. గత కొంత కాలంగా తాతను హింసిస్తున్నాడని సమాచారం. అందులో భాగంగానే ఆస్తి కోసం దారుణంగా హత్య చేశాడని తెలుస్తోంది. ప్రముఖ పారిశ్రామికవేత్త వెలమాటి చంద్రశేఖర జనార్ధనరావుది విశాల హృదయం. పశ్చిమగోదావరి జిల్లా దెందులూరు మండలం కొవ్వలి ఆయన సొంత గ్రామం. 1939 జూన్ 28న ఆయన జన్మించారు.

అప్పట్లోనే జనార్ధనరావు ఇంజినీరింగ్ చదివారు. అనంతరం కోల్‌కతాలోని హిందూమోటార్స్‌లో కొంతకాలం పనిచేశారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు వచ్చి పటాన్‌చెరు ప్రాంతంలో సొంత పరిశ్రమ స్థాపించారు. వెల్‌జాన్ హైడ్రేయర్, వెల్‌జాన్ డెన్సన్ సంస్థలను స్థాపించి పారిశ్రామికవేత్తగా ఎదిగారు. తన పరిశ్రమల ద్వారా వందల కోట్లు సంపాదించిన జనార్ధనరావు.. ఆ డబ్బులో చాలా వరకు సమాజసేవ కోసం దానం చేశారు.

స్వగ్రామంలో పాఠశాల కోసం కొత్త భవనాలు కట్టించారు. అత్యాధునిక ల్యాబ్, ఫర్నిచర్ ఏర్పాటు చేశారు. ఏలూరు సీఆర్ రెడ్డి కళాశాల్లో టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు కోసం 19 ఏళ్ల క్రితమే దాదాపు రూ. 2 కోట్లకు పైగా విరాళం ఇచ్చారు. హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ కోసం రూ. 10 కోట్లు దానం చేశారు. ఆ డబ్బుతో జనార్ధన్‌రావు తల్లి పేరిట ఆసుపత్రి ప్రాంగణంలో ఓ భవనం నిర్మించారు.

ఏలూరులో క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణం కోసం ఆయన రూ. 40 కోట్లు విరాళం ఇచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి పలు దఫాలుగా రూ.40 కోట్లు విరాళం ఇచ్చారు. ఇన్ని దానాలు చేసి.. సమాజంలో మంచి పేరు తెచ్చుకున్న జనార్ధనరావు చివరకు మనవడి చేతిలో దారుణ హత్యకు గురవడం బాధాకారం.

## 14 ఏళ్ల కొడుకును కొట్టి చంపిన కన్నతండ్రి..

పిల్లల్ని క్రమశిక్షణలో పెట్టటం తల్లిదండ్రుల బాధ్యత. అయితే.. పిల్లలను క్రమశిక్షణలో పెట్టాలనే తాపత్రయంతో తల్లిదండ్రులు చాలా కఠినంగా వ్యవహరిస్తుంటారు. కొంతమందైతే చిన్న చిన్న కారణాలకే పిల్లలన్ని విపరీతంగా కొడుతుంటారు. అలా ఓ తండ్రి చేసిన పని వల్ల రక్తం పంచుకుని పుట్టిన కొడుకుని చేజేతులా చంపుకోవాల్సి వచ్చింది. ఈ దారుణమైన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఆరేగూడెం గ్రామంలో చోటుచేసుకుంది.



14 ఏళ్ల కొడుకుడు కన్నతండ్రే స్వయంగా కొట్టి చంపేశాడు. రక్తం పంచుకు పుట్టిన కొడుకును కన్నతండ్రే కొట్టి చంపేశాడంటే.. పెద్ద కారణమే ఉండి ఉంటుందనుకుంటే పొరపాటే. చిన్న కారణానికే ఇంత దారుణానికి పాల్పడ్డాడు ఆ మూర?పు తండ్రి. ఈ ఘటన.. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఆరేగూడెంలో జరిగింది. గ్రామానికి చెందిన కట్టా సైదులు దంపతులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. వీరికి ముగ్గురు సంతానం. తమ పిల్లలు తమలా కాకుండా ఉన్నత స్థాయిలో ఉండాలని భావించి.. కష్టపడుతూ స్థాయికి మించి ప్రైవేట్ స్కూళ్లలో మంచి చదువులు చదివిస్తున్నారు. పిల్లలు పక్కదారి పట్టకుండా క్రమశిక్షణగా పెంచుతున్నారు. ఇంతవరకు అంతా బాగానే ఉంది. గత కొంతకాలంగా తండ్రి సైదులు మద్యానికి బానిసయ్యాడు. నిత్యం మద్యం తాగి ఇంటికి వచ్చి.. కుటుంబ సభ్యులను వేధిస్తున్నాడు. ఇలా రోజూ జరుగుతూనే ఉంది. కాగా.. చిన్న కుమారుడు భాను (14) చౌటుప్పల్ లోని అన్న మెమోరియల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. శనివారం (ఫిబ్రవరి 8) రోజున తన స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ పార్టీ నిర్వహించారు. ఈ పార్టీలో భాను కూడా పాల్గొన్నాడు. ఫేర్‌వెల్ పార్టీ వల్ల కాస్త ఆలస్యం కావటంతో.. భాను ఇంటికి వెళ్లేసరికి రాత్రయ్యింది.

దీంతో.. అప్పటికే మద్యం సేవించిన ఉన్న తండ్రి సైదులు ఎందుకు ఆలస్యమైందంటూ కొడుకును ఇష్టమున్నట్టు కొట్టాడు. మద్యం మత్తులో విచక్షణారహితంగా కొట్టటంతో.. భానుకు ఛాతిపై బలంగా దెబ్బలు తగిలాయి. దీంతో.. భాను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే చౌటుప్పల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. భానును పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్టుగా నిర్ధారించారు.

అయితే.. భానుకు పోస్టుమార్టం అవసరం లేదని మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకువచ్చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వ ఆసుపత్రి వర్గాలు కూడా పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. తాను కొట్టటం వల్లే కొడుకు చనిపోయాడన్న విషయాన్ని ఎవరికి చెప్పొద్దని భార్యను కూడా సైదులు బెదిరించాడు. తెల్లవారుజామున గుట్టుచప్పుడు కాకుండా భాను మృతదేహాన్ని ఖననం చేసేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించారు. అయితే.. గ్రామస్తులకు అసలు విషయం తెలిసి.. వెంటనే పోలీసులకు చెప్పారు. ఇంకేముంది రంగంలోకి దిగిన పోలీసులు అంత్యక్రియలను అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, కుటుంబ సభ్యులకు మధ్య వాగ్వాదం జరిగింది.

చివరికి భాను తండ్రి కొట్టటం వల్లే చనిపోయినట్టుగా తేలింది. పోలీసులు భాను మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి సైదులు మీద కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## మీర్‌పేట్ మర్డర్ కేసులో ట్విస్ట్.. వెలుగులోకి సంచలన విషయం..!

హైదరాబాద్ మీర్‌పేట్ మాధవి కేసులో మరో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. వెంకటమాధవిని చంపేందుకు భర్త గురుమూర్తికి మరో ముగ్గురు సహకరించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వారు గురుమూర్తి కుటుంబ సభ్యులే కాగా.. వారిలోనూ ఇద్దరు మహిళలు ఉన్నారని భావిస్తున్నారు. ఆ ముగ్గురు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సమాచారం.

హైదరాబాద్ మీర్‌పేట వెంకటమాధవి కేసు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. సంక్రాంతి పండగ రోజు భార్య మాధవిని రిటైర్డ్ జవాన్ గురుమార్తి దారుణంగా హత్య చేశాడు. ఆమె తలను గోడకేసి బాదాడు. మాధవి అక్కడక్కడే చనిపోయింది. ఘటన తర్వాత ఆమె శవాన్ని మాయం చేశాడు. కాయగూరలు కోసినట్టుగా భార్య శవాన్ని ముక్కలు చేశాడు. కాళ్లు, చేతులు, తల, మొండెం వేరు చేసి వాటిని వాటర్ హీటర్‌లో ఉడికించాడు. ఎముకలు పొడి చేసి చెరువులో పడేసినట్లు నిందితుడు గురుమూర్తి పోలీసుల ఎదుట వెల్లడించారు. చెప్పడానికి.. వినడానికి ఒళ్లు జలదరించే విధంగా పైశాచికంగా వ్యవహరించాడు.

తెలుగురాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఈ కేసును పోలీసులు సైంటిఫిక్ ఆధారాలతో ఛేదించారు. నిందితుడు గురుమూర్తిని అరెస్ట్ చేసి .. బీఎన్ఎస్ యాక్ట్ 103(1), 238, 85 సెక్షన్లకింద కేసు నమోదు చేశారు. హత్యకు ఉపయోగించిన 16 వస్తువుల ను సైతం స్వాధీనం చేసుకున్నారు. తాజాగా కేసులో మరో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. వెంకటమాధవిని చంపేందుకు భర్త గురుమూర్తికి మరో ముగ్గురు కుటుంబీకులు సహకరించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వారిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారని తెలిసింది. ఆ ముగ్గురు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సమాచారం. పోలీసులు శనివారం నుంచి గురుమూర్తిని కస్టడీలోకి తీసుకొని మరింత లోతుగా విచారిస్తున్నారు. అతడి విచారణ తర్వాత అసలు విషయాలు వెలుగులోకి వచ్చే ఛాన్స్ ఉందని పోలీసులు తెలిపారు.



భార్యను చంపిన తర్వాత గురుమూర్తి ఆమె తల్లితో కలిసి పోలీసు స్టేషన్‌లో మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చాడు. తనకు ఏమీ తెలియనట్లుగా ప్రవర్తించాడు. ఎటువంటి ఆధారాలు లేకుండా మాయం చేశాడు. గతంలో ఓ మహిళతో అతడికి పరిచయం ఉండగా.. అది వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఆ సమయంలో మాధవి కుటుంబ సభ్యులు అతడిపై దాడి చేశారు. దాంతో బయపడిన గురుమార్తు ఆమెను చంపేసి ఆనవాళ్లు లేకుండా మాయం చేశాడు. ఇప్పటికీ ఆమె మృతదేహం లభ్యం కాలేదంటే.. అతడు ఎంత పకడ్బందీగా మృతదేహాన్ని మాయం చేశాడో అర్థం చేసుకోవచ్చు.

## ఆటో ఎక్కిన యువతిపై డ్రైవర్ అత్యాచారయత్నం..

కొత్తగూడెం టౌన్‌లో మాటలు స్పష్టంగా రాని ఓ యువతిపై ఆటో డ్రైవర్ అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఆటో ఎక్కిన ఆమెను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి మరో వ్యక్తితో కలిసి అత్యాచారం చేసేందుకు ప్రయత్నించాడు. వారి నుంచి తప్పించుకున్న బాధితురాలు బంధువులకు విషయం చెప్పగా.. సినీఫక్కీలో వారు ఆటో డ్రైవర్‌ను పట్టుకున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓ యువతిపై ఆటో డ్రైవర్ అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. ఆటో ఎక్కిన యువతిని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అఘాయిత్యానికి ఒడిగట్టే ప్రయత్నం చేశాడు. మరో వ్యక్తితో కలిసి దారుణానికి పాల్పడ్డాడు. వారి చెర నుంచి తప్పించుకున్న యువతి విషయాన్ని బంధువులకు చెప్పింది. దీంతో సినీఫక్కీలో నిందితుడిని వారు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే.. కొత్తగూడెం జిల్లా కరకగూడెం గ్రామానికి చెందిన ఓ యువతి కొత్తగూడెం రామా టాకీస్ ప్రాంతంలోని తమ బంధువల ఇంటికి వెళ్లేందుకు శనివారం కొత్తగూడెం బస్టాండ్‌కు వచ్చింది. యువతికి సరిగ్గా మాటలు రావు. దీంతో ఆమె చెప్పే అడ్రస్ ఆటో డ్రైవర్ గుగులోత్ కుమార్‌కు అర్థం కాలేదు. పక్కనే ఉన్న మరో డ్రైవర్ యువతి దగ్గర ఉన్న సెల్ నంబర్‌కు ఫోన్ చేసి అడ్రస్ కనుక్కున్నాడు. అనంతరం కుమార్‌కు అడ్రస్ చెప్పాడు. యువతి ఆటోలో ఎక్కగా.. అందులో అప్పటికే మరో వ్యక్తి ఉన్నాడు. అయితే ఆమె చెప్పిన అడ్రస్‌కు కాకుండా డ్రైవర్ కుమార్ హేమచంద్రాపురం రోడ్డులోని రైల్వే గేట్ పక్కన గల అటవీ ప్రాంతంలోకి ఆమెను తీసుకెళ్లాడు.

అది గమనించిన యువతి.. ఎక్కడికి తీసుకెళు_న్నారని సైగలతో డ్రైవర్‌ను నిలదీసింది. ఈ క్రమంలోనే ఆటో డ్రైవర్ కుమార్ , మరో వ్యక్తి ఆమెపై అత్యాచారానికి యత్నించారు. వారి చెర నుంచి తప్పించుకున్న యువతి.. రైల్వే గేట్ వైపు పరుగులు తీసింది. అక్కడ ఉన్న ఉద్యోగికి సైగలతో విషయం చెప్పింది. యువతి వద్ద ఉన్న నంబర్‌కు ఫోన్ చేసిన రైల్వే ఉద్యోగి జరగిన విషయం చెప్పారు. అక్కడకు చేరుకున్న యువతి బంధువులు.. జరిగిన విషయంపై ఆరా తీశారు.

బస్టాండ్ ప్రాంతంలోని సీసీ కెమెరాలను పరిశీలించి ఆటోడ్రైవర్‌ను గుర్తించారు. అంతకు ముందు అడ్రస్ కోసం కాల్ చేసిన ఆటో డ్రైవర్ ద్వారా కుమార్ అడ్రస్ కనుకున్నారు. పట్టణంలోని సూపర్‌బజార్ నుంచి మెయిన్ హాస్పిటల్ వెళ్లే మార్గంలో ఆటో డ్రైవర్‌ను గుర్తించారు. వీరిని చూసిన కుమార్ పారిపోయే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో రెండు కార్లు, మరో ఆటోను ఢీకొట్టాడు. అయినా పట్టు వదలకుండా సినీఫక్కీలో అతడిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

## ఆ ఘనత మాత్రం బీఆర్ఎస్ పార్టీదే..



తెలంగాణలో త్వరలోనే ఉపఎన్నికలు వస్తాయని.. కార్యకర్తలు, ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే స్పందించారు. ఉపఎన్నికలొస్తే తాను కచ్చితంగా బరిలో ఉంటానని కడియం శ్రీహరి స్పష్టం చేశారు. అయితే.. పార్టీ ఫిరాయింపులపై మాట్లాడుతూ.. ఇంట్రెస్టింగ్ కామెంట్స్ -చేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇచ్చిన ఘనత కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీదేనని చెప్పుకొచ్చారు.

తెలంగాణలో రాజకీయ పరిస్థితులు రోజురోజుకు మరింత ఆసక్తికరంగా మారుతున్నాయి. అధికార ప్రతిపక్ష పార్టీల నేతల మధ్య జోరుగా మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా.. ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై సర్వత్రా చర్చ నడుస్తోంది. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన కాంగ్రెస్ కండువా కప్పుకున్న పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడే వరకు న్యాయపరంగా పోరాడతాని, అందుకోసం న్యాయ నిపులతో అన్ని అనూకూలతలపై చర్చిస్తున్నామని ఢిల్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే.. తెలంగాణలో ఉపఎన్నికలు రావటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. ఈనెల 10వ తేదీన తీర్పు రానుందని కడియం తెలిపారు. అయితే.. సుప్రీంకోర్టు తీర్పును కచ్చితంగా శిరసావహిస్తామని.. అందులో ఏమాత్రం వెనక్కిపోయేది లేదని చెప్పుకొచ్చారు. ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే మాత్రం తప్పకుండా బరిలో ఉంటానని కడి శ్రీహరి స్పష్టం చేశారు.

మరోవైపు.. బీఆర్ఎస్ పార్టీ స్వార్థ రాజకీయాలు చేస్తోందని కడియం శ్రీహరి చెప్పుకొచ్చారు. గులాబీ పార్టీ నేతలు ఒకసారి వెనక్కి తిరిగి చూసుకుంటే మంచిదని హితవు పలికారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను మంత్రులు చేసిన ఘనత కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీదేనని విమర్శించారు. అప్పట్లో ఫిరాయింపులను ప్రోత్సహించిన బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు సుద్దపూసల్లా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఫిరాయింపుల మీద మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు ఎంత మాత్రమూ లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తే సంసారం.. వేరే పార్టీ చేస్తే వ్యవభిచారమా అని కడియం శ్రీహరి ఘాటుగా ప్రశ్నించారు. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే కేటీఆర్ సంతోషపడుతున్నారని కడియం మండిపడ్డారు. అక్కడ ఆప్ ఓడిపోవాడానికి ప్రధాన కారణం బీఆర్ఎస్ పార్టీనేనని చెప్పుకొచ్చారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కారణంగానే ఆమ్ ఆద్మీ పార్టీ ఓడిపోయిందని స్పష్టం చేశారు. అందులు కారణం బీఆర్ఎస్ పార్టీతో స్నేహం చెయ్యడమేనన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్-కాంగ్రెస్ పార్టీలు కలిసి పోటీ చేస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. కేజ్రీవాల్ అతిగా ఊహించుకుని ఒంటరిగా వెళ్లడం వల్లే.. ఓటమి చవి చూశారన్నారు.

> ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. ఈనెల 10వ తేదీన తీర్పు రానుందని కడియం తెలిపారు. అయితే.. సుప్రీంకోర్టు తీర్పును కచ్చితంగా శిరసావహిస్తామని.. అందులో ఏమాత్రం వెనక్కిపోయేది లేదని చెప్పుకొచ్చారు. ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే మాత్రం తప్పకుండా బరిలో ఉంటానని కడి శ్రీహరి స్పష్టం చేశారు. మరోవైపు.. బీఆర్ఎస్ పార్టీ స్వార్థ రాజకీయాలు చేస్తోందని కడియం శ్రీహరి చెప్పుకొచ్చారు. గులాబీ పార్టీ నేతలు ఒకసారి వెనక్కి తిరిగి చూసుకుంటే మంచిదని హితవు పలికారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను మంత్రులు చేసిన ఘనత కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీదేనని విమర్శించారు. అప్పట్లో ఫిరాయింపులను ప్రోత్సహించిన బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు సుద్దపూసల్లా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.




## రాష్ట్రంలో తొలి జీబీఎస్ మరణం..

### చికిత్స పొందుతూ మహిళ మృతి, వ్యాధి లక్షణాలు ఇవే

మహారాష్ట్రలో గత కొన్ని రోజులుగా జీబీఎస్ కేసులు ఆందోళనకు గురిచేస్తున్న విషయం తెలిసిందే. వందకు పైగా జీబీఎస్ కొత్త కేసులు నమోదు కాగా.. పలువురు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా తెలంగాణలో తొలి జీబీఎస్ మరణం నమోదైంది. సిద్దిపేట జిల్లాకు చెందిన ఓ మహిళ హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది.

మహారాష్ట్రను గులియన్ బారే సింద్రోమ్ వణికిస్తున్న సంగతి తెలిసిందే. ఈ వ్యాది బారినపడి ఇప్పటికే అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. తాజాగా..తెలంగాణలోనూ ఈ వ్యాధి కలకలం సృష్టిస్తోంది. జీబీఎస్ వ్యాధి బారినపడి ఓ మహిళ మృతి చెందింది. రాష్ట్రంలో ఇదే తొలి జీబీఎస్ మరణం. సిద్దిపేట జిల్లాకు చెందిన వివాహిత గులియన్ బారీ సింద్రోమ్ అనే నరాల వ్యాధి బారిన పడి శనివారం మృతిచెందారు. గత పది రోజుల క్రితమే ఆమెకు వ్యాధి సోకినట్లు నిర్ధరణకు రాగా.. అప్పట్నుంచి ఆమెను హైదరాబాద్ నగరంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నారు. తాజాగా ఆమె మృతి చెందినట్లు డాక్టర్లు వెల్లడించారు. దీంతో రాష్ట్రంలో కలవరం మ్మొదలైంది.

జీబీఎస్ వ్యాధి లక్షణాలు ఇవే..


శరీరానికి సోకిన ఇన్ఫెక్షన్‌కు ప్రతిస్పందించే రోగ నిరోధక వ్యవస్థ శరీరంలోని నరాలపై దాడి చేసే అరుదైన పరిస్థితిని గులియన్ బారే సింద్రోమ్ అని అంటారు. జీబీఎస్ వ్యాధి సోకిన వారిలో శరీరమంతా తిమ్మిరిగా అనిపిస్తుంది. తీవ్రమైన జ్వరం, వాంతులు వంటి లక్షణాలు ప్రాథమిక దశలో కనిపిస్తాయి. వీటితో పాటుగా పొత్తికడుపు నొప్పి, ఒక్కసారిగా నీరసంగా అనిపించడం, డయేరియా, కండరాలు బలహీనంగా మారడం వంటివి గులియన్ బారే సింద్రోమ్ లక్షణాలుగా చెప్పుకోవచ్చు. ఇది నీటి ద్వారా, కలుషిత ఆహారం తీసుకోవడం ద్వారా బ్యాక్టీరియా రూపంలో సోకుతుంది. అయితే.. ఇది అంటువ్యాధి కాకపోవటం ఊరటనిచ్చే అశం. జీబీఎస్ వ్యాధి గురించి ప్రజలు ఆందోళకు గురికావొద్దని డాక్టర్లు సూచిస్తున్నారు. చికిత్సతో బాధితులకు నయం చేయొచ్చని వైద్య నిపుణులు అంటున్నారు.

ఈ జాగ్రత్తలు తీసుకోండి.. గులియన్ బారే సింద్రోమ్ అనేది అంటు వ్యాది కాదు కాబట్టి ప్రజలు బయపడాల్సిన పని లేదు. కలుషిత ఆహారం, నీరు ద్వారా బ్యాక్టిరీయా వ్యాప్తి ద్వారా ఎక్కువగా వ్యాధి బారిన పడుతుంటారు. కాబట్టి ప్రజలు శుభ్రమైన పరిసరాల్లోని ఆహారాన్ని.. వేడి వేడిగా తీసుకుంటే మంచిది. దాంతో పాటుగా నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కాచి చల్లార్చిన తర్వాతనే మంచినీటిని తాగటం ఉత్తమం. వ్యక్తిగత శుభ్రతకు ఎక్కువగా ప్రాధాన్యం ఇవ్వాలి. తరుచుగా చేతుల్ని సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కోవాలి. ఇటువంటి చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ప్రజలు జీబీఎస్ బారిన పడకుండా ఉండొచ్చు.

## అన్నం పెట్టిన సంస్థకే సున్నం పెట్టాడు..

హైదరాబాద్ నగరంలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. అన్నం పెట్టిన సంస్థకే సున్నం పెట్టిన ఓ వ్యక్తి ఏకంగా రూ.1.15 కోట్లు కొట్టేశాడు. ప్రైవేటు ఫైనాన్స్ బ్యాంకింగ్ సంస్థను మోసం చేసి కస్టమర్ల నుంచి డబ్బులు కాజేసి పరారయ్యాడు. సంస్థ యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

అన్నం పెట్టిన సంస్థకే కన్నం పెట్టాడో ప్రబుద్ధుడు. కంపెనీ సొమ్మును బంధువుల ఖాతాలకు మళ్లించి సొంతానికి వాడుకున్నాడు. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా రూ.1.15 కోట్లు కొట్టేశాడు. ఈ ఘటన హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్ సంస్థ అయిన ఎన్‌బీఎఫ్‌సీ జూబ్లీహిల్స్ శాఖలో 11 ఏళ్ల క్రితం లక్ష్మీనారాయణ అనే వ్యక్తి కలెక్షన్ ఏజెంట్‌గా ఉద్యోగంలో చేరాడు. అనంతరం కలెక్షన్ హెడ్‌గా ప్రమోషన్ పొందాడు. ఆ సంస్థ నుంచి లోన్లు పొందిన వారి నుంచి అసలు, వడ్డీ వసూలు చేసే



బాధ్యతలు లక్ష్మీనారయణే చూసేవాడు.

అయితే కంపెనీ డబ్బుపై అతడికి ఆశ పుట్టింది. పెద్దఎత్తున వస్తున్న నగదు కాజేసేందుకు ప్లాన్ వేశాడు. అందుకు అనుగుణంగా లోన్లు తీసుకున్న కస్టమర్లకు తమ కుటుంబసభ్యుల బ్యాంకు అకౌంట్ల నెంబర్లు ఇచ్చాడు. సంస్థ బ్యాంకు అకౌంట్లు మారాయని.. ఇందులో జమ చేయాలని సూచించేవాడు. దీంతో కస్టమర్లు లక్ష్మీనారాయణ చెప్పిన అకౌంట్లలో డబ్బులు జమ చేసేవారు. అయితే గత కొంత కాలంగా సంస్థలో ఢీపాల్టర్లు పెరుగుతున్నారు. ఈ విషయంపై సంస్థ ఉన్నతాధికారులు దృష్టి సారించారు. గతేడాది డిసెంబరులో కంపెనీ ప్రతినిధులు మోసం జరుగుతున్న విషయాన్ని గుర్తించారు. విషయం తెలుసుకున్న లక్ష్మీనారాయణ కుటుంబంతో సహా పారిపోయాడు.

కంపెనీ అంతర్గత ఆడిటింగ్‌లో దాదాపు రూ.30 లక్షలు దారి మళ్లినట్లు తేలింది. ఫేక్ డాక్యుమెంట్లు, ఫోర్జరీ సంతకాలతో లోనులు పొందిన వారికి ఎన్‌వోసీ జారీ చేసినట్లు తేల్చారు. లక్ష్మీ నారాయణ సంస్థకు సంబంధించిన ల్యాప్‌ట్యాప్, కంప్యూటర్, మూడు మొబైల్ ఫోన్లు సైతం తీసుకెళ్లినట్లు గుర్తించారు. సంస్థ ఫిర్యాదుతో గతేడాది డిసెంబరులోనే బంజారాహిల్స్ పోలీసులు కేసు బుక్ చేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు మ్మొత్తంగా రూ.1.15 కోట్లు పక్కదారి పట్టినట్లు గుర్తించారు. కేసు తీవ్రత దృష్ట్యా వెంటనే నగర సీసీఎస్‌కు బదిలీ చేశారు. పరారీలో ఉన్న లక్ష్మీనారాయణ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. త్వరలోనే అతడిని పట్టుకొని డబ్బులు రికవరీ చేస్తామని చెబుతున్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# మార్చి 5 నుండి 9వ తేదీ వరకు ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ : జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఫిబ్రవరి 11**



ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 5 నుండి 9వ తేదీ వరకు మహా సంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు టిటిడి జేఈవో శ్రీ వి.వీరబ్రహ్మం చెప్పారు. శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో జరుగుతున్న జీర్ణోదరణ మరమ్మత్తు పనులు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంగళవారం జేఈవో అధికారులతో ఒంటిమిట్టలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ గర్భాలయంలో జీర్ణోద్ధరణ కోసం గత ఏడాది సెప్టెంబరు 6 నుండి 8వ తేదీ వరకు "బాలాలయం" నిర్వహించినట్లు తెలిపారు. భారత పురాతత్వ శాఖ ఆధ్వర్యంలో ఆలయంలో పునరుద్ధరణ పనులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సకాలంలో ఆలయ పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని టిటిడి అధికారులను కోరారు. మార్చి 5 నుండి 9వ తేదీ వరకు ఆలయంలో మహా సంప్రోక్షణ నిర్వహించి, భక్తులకు మూలమూర్తి దర్శనం కల్పించనున్నట్లు తెలియజేశారు. కడప జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని స్వామివారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఇందుకోసం త్వరలో జిల్లా అధికారులతో కలిసి బ్రహ్మోత్సవాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు వివరించారు. ఒంటిమిట్ట ఆలయ పునరుద్ధరణ పనులు, ఏప్రిల్ నెలలో జరగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అన్ని విభాగాల అధికారులతో జేఈవో సమీక్ష నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని వేసవి నేపథ్యంలో భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం జేఈవో ఆలయంలో జరుగుతున్న మరమ్మత్తు పనులు, కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఈ శ్రీ సత్యనారాయణ, ఎస్ఈ (ఎలక్ట్రికల్) శ్రీ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవో శ్రీ పి.వి.నటేష్ బాబు, విజిఓ శ్రీమతి సదాలక్ష్మి, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# టీటీడీకి రెండు ద్విచక్ర వాహనాలు విరాళం

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, ఫిబ్రవరి 11**



తిరుమల శ్రీవారికి మంగళవారం చెన్నైకి చెందిన టివిఎస్, బెంగళూరుకు చెందిన ఎన్ డిఎస్ ఎకో సంస్థల ప్రతినిధులు విద్యుత్ ద్విచక్ర వాహనాలను విరాళంగా అందించారు. టీవీఎస్ ఐ క్యూబ్ ఎక్స్‌వాహనం ధర రూ.2.70 లక్షలు, ఎన్ డిఎస్ ఎకో వాహనం ధర రూ.1.56 లక్షలు అని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ముందుగా అలయం వద్ద ఈ వాహనానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాహనం తాళాలను టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరికి ఆయా సంస్థల ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీవిఎస్ చైర్మన్ శ్రీ వేణు శ్రీనివాసన్, ఎండి శ్రీ సుదర్శన్, తిరుమల డిఐ శ్రీ సుబ్రమణ్యం, ఎన్ డిఎస్ ఎకో సంస్థ చైర్మన్ ఎంహెచ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి ఎక్కడ?

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



మండల అభివృద్ధిపై ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ సమావేశంలో జెడ్పిటిసి సభ్యురాలు శివలక్ష్మి,హాజరు కాకపోవడం గమనర్హం. జడ్పిటిసి సభ్యురాలుగా ఎన్నికైనప్పటి నుంచి ఎక్కువగా సమావేశాలకు హాజరు కావడం లేదు.ప్రజా ప్రతినిధిగా ఎన్నికై ప్రజల సమస్యల కోసం మండల అభివృద్ధి కోసం చర్చించే సర్వసభ్య సమావేశానికి హాజరుకాకోవడం అధికారులు పిలవడం లేదా దళిత మహిళా కావడంతో సమావేశాలకు దూరంగా వుందని పలువురు చర్చించుకుంటున్నారు.మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్,ఆధ్వర్యంలోఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి,అధ్యక్షతన సమావేశం జరిగింది.సమావేశానికి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,రోడ్డు భవనాల శాఖ, మైనర్ ఇరిగేషన్ శాఖ,ఎక్సైంజ్ శాఖ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు హాజరు కాకపోవడం గమనర్హం.సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు .అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది పట్టణంలో మరియు ఆయా గ్రామాల్లో చేసే సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు.ప్రతి ఒక్కరూ హౌస్ హెల్డ్ మ్యాపింగ్ లోతప్పనిసరిగా వుండాలని అన్నారు.సర్వేలోప్రజలు సమాచారం ఇవ్వకపోతే ప్రభుత్వ పథకాలు వర్తించవని అన్నారు. రెవెన్యూ సిబ్బంది సర్వేకు సహకరించడం లేదని వారిపై చర్యలు తీసుకోవాలని డిటి మహేశ్వర రెడ్డి,కి సూచించారు.అనంతరం ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి,మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో వుంచుకొని త్రాగునీటి సమస్య తలెత్తకుండాచర్యలు తీసుకోవాలని కోరారు. పది పరీక్షల్లోమంచి ఫలితాలు తీసుకురావాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు.

# ఫిబ్రవరి 18 నుండి 26వ తేదీ వరకు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి, ఫిబ్రవరి 11**



శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఫిబ్రవరి 18 నుండి 26వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఫిబ్రవరి 17వ తేదీ సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 8 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు.

బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :

తేదీ

18-02-2025ఉదయం - ధ్వజారోహణం (మీనలగ్నం)

రాత్రి - పెద్దశేష వాహనం

19-02-2025

ఉదయం - చిన్నశేష వాహనం

రాత్రి - హంస వాహనం

20-02-2025

ఉదయం - సింహ వాహనం

రాత్రి - ముత్యపుపందిరి వాహనం

21-02-2025

ఉదయం - కల్పవృక్ష వాహనం

రాత్రి - సర్వభూపాల వాహనం

22-02-2025

ఉదయం - పల్లకీ ఉత్సవం(మోహినీ అవతారం)

రాత్రి - గరుడ వాహనం

23-02-2025

ఉదయం - హనుమంత వాహనం

సాయంత్రం - స్వర్ణరథం,

రాత్రి - గజ వాహనం

24-02-2025

ఉదయం - సూర్యప్రభ వాహనం

రాత్రి - చంద్రప్రభ వాహనం

25-02-2025

ఉదయం - రథోత్సవం

రాత్రి - అశ్వవాహనం

26-02-2025

ఉదయం - చక్రస్నానం

రాత్రి - ధ్వజావరోహణం

ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ వాహనసేవల ముందు కోలాటాలు, భజన కార్యక్రమాలను నిర్వహించను న్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించనున్నారు.

# ప్రతి రైతుకు తప్పనిసరి గుర్తింపు సంఖ్య యూనిక్ కోడ్( యూసి )ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి.**









పత్తికొండ మండలంలోని ఫిబ్రవరి 11 మంగళవారం అన్ని రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్న రైతు సేవ కేంద్రాలలో ప్రతి రైతు పట్టా పొలం ఉన్నవాళ్లు గుర్తింపు సంఖ్యను రిజిస్ట్రేషన్ చేసుకోవలెను ఆధార్ తో ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో యూనికోడ్ యు సి ని కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది అందుకుగాను డిజిటలైజేషన్ చేయాలన్న సంకల్పంతో ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం చేపట్టింది

2 .మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల ప్రకారంగా 15,195 మంది రైతులు ఉన్నట్లు గుర్తించడం జరిగినది అయితే ఫిబ్రవరి 25 లోపల గ్రామాలలో ఉన్న అందరూ రైతులు యూనిక్ ఐడి కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవలసి ఉంది కావున ప్రతి ఒక్కరూ మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా అందరి రైతులకి తెలియజేస్తున్నాము

3 . ప్రభుత్వం భూ యజమానులకు మాత్రమే ముందుగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ఎందుకనగా తొలత పిఎం కిసాన్ లబ్ధిదారులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నెంబర్లు జారీ చేస్తారు ఆ తర్వాత మిగిలిన భూ యజమానులకు జారీ చేయనున్నారు దీనివలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన పథకాలు పొందాలంటే భూ యజమానులు తప్పనిసరి ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో నమోదు కావాలని తెలియజేస్తున్నాము

4 ప్రయోజనాలు ఎన్నో ప్రతి రైతుకు జారీ చేసే యూనిట్ ఐడీకి ఆయా రైతుల సీజన్లో పొందే సబ్సిడీలు రుణాలు పంట బీమా వంటి పథకాలు అనుసంధానం చేస్తారు ఇలా తయారైన ఫార్మర్ రిజిస్ట్రేషన్ యూనిక్ ఐడి ల్యాండ్ ఏపీ ఐ ఆధార్ బెస్ట్ అతంటికేషన్ మరియు పిఎం కిసాన్ వంటి డిజిటల్ అగ్రికల్చర్ ప్లాట్ ఫామ్ కు అనుసంధానం చేస్తారు

5 కౌలు రైతులతో పాటు ల్యాండ్లెస్ లేబర్స్ సైతం ఈ రిజిస్ట్రీలో తమ ఆధార్ నెంబరు ఆధారంగా పేర్లు నమోదు చేసుకోవచ్చు. ఈ ఐడి ఉపయోగించిన కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా బ్యాంకు లింకేజీ తో కూడిన ఆర్థిక సేవలను పొందవచ్చు పంటలకు కనీసం మద్దతు ధర పొందేందుకు ఈ ఐడి ఉపకరిస్తుంది ఈ ఐడి సాయంతో దేశంలో ఎటు నుంచైనా రైతులు రుణం అర్హత రుణబకాయిలు ప్రభుత్వ పథకాలు జమ వంటి వివరాలు క్షణాల్లో తెలుసుకునే వెసులుబాటు జరుగుతుంది

6. ఈరోజు పత్తికొండ మండలంలోని పులికొండ దూదేకొండ పందికోన దేవనబండ మరియు జుటూరు గ్రామాలను సందర్శించి అన్ని రైతు సేవ కేంద్రాలలోని రైతు సేవా సిబ్బందికి రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని ప్రతి రైతుకు ఈ గుర్తింపు సంఖ్యను అందేలా చర్యలు తీసుకోవాలని రైతు సేవ కేంద్రం సిబ్బందికి సీరియస్ గా తెలియజేయడం జరిగినది ప్రతి రైతు గ్రామంలోని ఇరుగుపొరుగు వారికి అలాగే పొలంలో నీ ఇరుగుపొరుగు రైతులకి తెలియచేసి ఈ నెంబర్ ని ప్రతి ఒక్కరికి నమోదు చేసుకునేటట్లు సహకరించాలని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనాథ్ మరియు అన్ని రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు ఏ వెంకటరాముడు మండల వ్యవసాయఅధికారి పత్తికొండ.

# బడ్జెట్ కసరత్తులో ఆర్థికమంత్రి కేశవ్ బిజీ

**అమరావతి:** కొత్తగా ఎపిలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు సిద్ధం అవుతోంది. ఆర్థికమంత్రిగా పయ్యావుల కేశవ్‌కు ఇది తొలి సవాల్ కానుంది. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం లేకున్నా..రాజకీయంగా సుదీర్ఘకాలం ఉన్న అనుభవం ఉంది. అప్పులకుప్పగా ఉన్న ఎపిని గట్టెక్కించడంతో పాటు, అనేక రంగాలను గాడిలో పెడుతున్న తరుణంలో బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు ముమ్మరంగా జరుగుతోంది. వివిధ శాఖలకు చెందిన మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వంకనుక ఆయన తన విశేష అనుభవంతో సూచనలు సలహాలు ఇస్తున్నారు. ప్రధానంగా అభివృద్ధి పక్కకు పోకుండా, సంక్షేమం జారిపోకుండా కత్తిమీద సాములా ఇప్పుడు మంత్రి కేశవ్ కసరత్తు చేస్తున్నారు. ఆయా శాఖల కార్యదర్శులతో మంత్రి పయ్యావుల ప్రీ-బ్జడెటరీ

సమావేశాలు నిర్వహిస్తున్నారు. తమ శాఖలకు కావాల్సిన నిధులను.. ప్రవేశపెట్టేబోయే పథకాలను సమీక్షల్లో మంత్రి పయ్యావులకు ఆయా శాఖల మంత్రులు వివరించారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులను కేటాయించాల్సిందిగా ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు.. పయ్యావులను కోరారు. ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టులకు నిధుల విడుదల చేసే దిశగా ఆలోచన చేస్తున్నారు. ఏయే ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలోననే అంశంపై ఓ స్పష్టమైన అవగాహనతో ప్రభుత్వం ఉంది. నీటి ప్రాజెక్టులకు రూ.32 వేల కోట్లు కేటాయించాలని జల వనరుల శాఖ ప్రతిపాదించగా.. అంత పెద్దమొత్తంలో కేటాయింపులు అసాధ్యమని.. ఈ ఏడాదికి రూ.21 వేల కోట్లతో సర్దుకోవాలని నిమ్మలకు పయ్యావుల సూచించారు. ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.9,000 కోట్లు, గాలేరు-నగరి, హంద్రీ-నీవాకు చెరో రూ.4,500 కోట్లు, వెలిగొండకు రూ.1,800 కోట్లు ఇస్తామన్నారు. అయితే ఈ కేటాయింపులతో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, ఇతర చిన్న, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులను ఎలా చేపడతామని నిమ్మల ప్రశ్నించారు. చాలా ప్రాజెక్టుల పనులు ముందుకు సాగవన్నారు. ప్రాజెక్టుల యాజమాన్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆర్థిక మంత్రిని కోరారు.

గతంలో ఏయే రంగాలను విస్మరించారు, ఎక్కడెక్కడ దుబారా చేశారన్నది గమనించి ముందుకు సాగేలా చర్చలు చేస్తున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ బడ్జెట్‌లో అతిపెద్ద సవాల్‌గా ఉండనుంది. అలాగే వివిధ సంక్షేమ శాఖల్లో అమలు చేయాల్సిన పథకాలు వాటికి అవసరమైన డ్జెట్ కేటాయింపులు చూసుకోవాలి. ఆయా శాఖల మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, గుమ్మడి సంధ్యారాణి, ఎన్ఎండీ ఫరూక్ ఇప్పటికే ప్రతిపాదనలు ఇచ్చారు. కాగా మైనింగ్ శాఖకు అవసరమైన నిధులను కేటాయించాలని ఆ శాఖ ఉన్నతాధికారులు మంత్రి పయ్యావులను కోరారు. మైనింగ్ శాఖ నుంచి ఆదాయాన్ని కూడా అదే స్థాయిలో తీసుకురావాలని అధికారులకు మంత్రి సూచించారు. గనుల శాఖ నుంచి వీలైనంత నిధులు వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే ఆదేశించారు. ప్రాధాన్యతల వారీగా బ్జడెట్ ప్రతిపాదనలు పెట్టాలని మంత్రి కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ ప్రతిపాదనలు పెట్టాల్సి ఉంటుంది.

# అవినీతి రాజకీయాలను ప్రజలే పాతరేయాలి !

వివిధ కేసుల్లో ఉన్న ప్రజాప్రతినిధులను తక్షణం రాజకీయాలకు దూరంగా చేయాల్సిన అవసరాన్ని తాజాగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రజాస్వామ్యవాదులను, లేదా భారత ప్రజలను హెచ్చరించింది. చట్టాలు చేసే ప్రజాప్రతినిధులు నేరస్తులు అయివుంటే ఆ చట్టాలు ఎలా ఉంటాయో ఊహించుకోవాలి. చట్టాలను తుంగలో తొక్కుతున్న వైనం చూస్తున్నాం. కోర్టు తీర్పులను కాలరాస్తున్న నేతలను చూస్తున్నాం. ఇలాంటి సమయంలో సుప్రీం ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ప్రజలకు కనువిప్పు కావాలి. అవినీతి, క్రిమినల్ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలంతా చైతన్యం కావాలి. మాకొద్దీ దగుల్బాజీ రాజకీయమని నినదించాల్సి ఉంది. మరో అన్నా హజారే లాగా ఉద్యమించాల్సి ఉంది. ప్రజలు తమ దేశం కోసం లేదా అవినీతి లేని రాజకీయం కోసం కొంతం సమయం వెచ్చించాల్సి ఉంది. చిన్న లంచం తీసుకుంటేనే అరెస్ట్ చేసి బొక్కలో వేస్తున్న మనం..ఇప్పుడు క్రిమినల్ కేసులు, డబ్బులు స్వాహా చేసిన వారిని, ప్రజాధనం లూటీ చేసిన వారిని రాజకీయాల్లో కొనసాగించడం అవసరమా అన్నది చర్చించాలి. ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరిగింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. 42 మంది లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, కొన్ని చోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అమికస్ క్యూరీ తన నివేదికలో పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిజానికి చట్టాలు చేసే పార్లమెంట్, అసెంబ్లీలో క్రిమనల్స్ లేదా కేసులు ఉన్నవారు మంచి చట్టాలు చేస్తారని అనుకోవడానికి లేదు. బెయిల్‌పై ఉన్న జగన్ ఐదేళ్లు సిఎంగా పాలన చేశారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేశారు. తొమ్మిదిన్నరేళ్లు సిఎంగా ఉన్న కెసిఆర్ అనేక ఆర్థిక అవతవకలకు పాల్పడ్డారు. ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయనే అన్నాహజారే జనలోక్‌పాల్ బిల్లు తేవాలని డిమాండ్ చేశారు. కానీ కోర్టు కేసుల్లో ఉన్న నేతలు మళ్లీ మళ్లీ ఎన్నికవుతూ...ఈ సదాశయాన్ని తుగంలో తొక్కారు. తమ విలాసాలకు డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేశారు. అందుకు కేజ్రీవాల్ నివాసం, విశాఖలో జగన్ కట్టించిన విలాసవంతమైన భవనాలే నిదర్శనం. ప్రజలు తిండికి, గుడ్డకు కష్టపడుతుంటే ..ప్రజాధనంతో జల్సాలు చేసే నేతలు దేశానికి అవసరమా అన్నది ప్రజలే ఆలోచించాలి. ఇకపోతే కేసులు ఎదుర్కొంటున్న నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు. దీనిపై సుప్రీం కోర్టు ధర్మాసనం స్పందిస్తూ క్రిమినల్ కేసులుంటే ఉద్యోగంలో చేరేందుకే అనర్హులని, అలాంటిది ప్రజా ప్రతినిధులుగా ఎలా అర్హులవుతారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని కూడా సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొన్ని ర ష్ట్రాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. నిజానికి సుప్రీం వెలిబుచ్చిన అభిప్రాయాన్నే ఆనాడు అన్నాహజారే వెలిబుచ్చారు. రాజకీయ అవినీతిని తరిమేందుకు ప్రత్యేక కోర్టులు లేదా జనలోక్÷-పాల్ రావాలని డిమాండ్ చేశారు. నేను అవినీతికి వ్యతిరేకమని అంటున్న మోడీ కూడా దీనిగురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇకపోతే రాజకీయ నేతలు తెలివిలో ఆరితేరారు. లాలూప్రసాద్పై కేసు రాగానే ఆయన భార్యను రంగంలోకి

దింపారు. తరవాత కుమారుడు రంగంలోకి దిగాడు. శిక్షపడిన వారిని పార్టీ పదవుల్లో ఉండరాదని చెబితే వారు తమ భార్యల ద్వారానో, మరెవరి ద్వారానో రిమోట్ కంట్రోల్‌తో పార్టీని నడిపిస్తున్నారు. అందువల్ల అన్ని రకాల పరిస్థితులను ఊహించి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, మేం తీసుకునే నిర్ణయం లోపభూయిష్ఠంగా ఉండరాదు. అలా ఉంటే తీర్పు ఎలాంటి ప్రభావం చూపకపోగా, వ్యవస్థపై ప్రజలు మరింతగా విశ్వాసం కోల్పోతారని కూడా సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. అందుకే రాజకీయాలు నేరమయం కావడం తీవ్ర అంశమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. క్రిమినల్ కేసుల్లో దోషిగా తేలినవారు పార్లమెంటుకు ఎలా వస్తారని విస్మయం వ్యక్తం చేసింది. 42 శాతం మంది సిటింగ్ సభ్యులపై పెండింగ్ కేసులుండడం సిగ్గుచేటని తెలిపింది. శిక్షపడ్డ ప్రజాప్రతినిధులపై కేవలంఆరేళ్ల పాటే అనర్హత వేటు వేసి వదిలేస్తే ఎలా అని కూడా సంశయించింది. వారిపై శాశ్వత వేటు వేయాలి.. చట్టాలు చేసేవారు పవిత్రంగా ఉండాలని వ్యాఖ్యానించింది. దోషిగా తేలిన వ్యక్తి రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ఉండడం సరైనదేనా అని కూడా ప్రశ్నించింది. సుప్రీం అభిప్రాయం ప్రకారం నేరాలకు పాల్పడి శిక్ష పడ్డ రాజకీయ నేతలు చట్టసభల్లో పోటీ చేయకుండా శాశ్వతంగా నిషేధం విధించడం అవసరం. అప్పుడే మన ప్రజాస్వామ్యంలో కళంకితును దూరం చేయగలం. ఈ విషయంలో మూడు వారాల్లోగా అభిప్రాయాన్ని తెలపాలంటూ సుప్రీంకోర్టు కేంద్రాన్ని, ఎన్నికల కమిషన్‌ను ఆదేశించిన నేపథ్యంలో వారి అభిప్రాయం ఎలా ఉన్నా ప్రజలు ముఖ్యంగా ఓటేస్తున్న ఓటర్లు చర్చించాలి.

# హెచ్ఐవి టెస్ట్ చేయించుకున్న బ్రిటన్ ప్రధాని

**లండన్:** బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ హెచ్ఐవీ పరీక్షను చేయించుకున్నారు. జీ7 నాయకుల్లో బహిరంగంగా హెచ్ఐవీ పరీక్ష చేయించుకున్న మొదటి ప్రధాని స్టార్మర్ అని ఆయన కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈసందర్భంగా దేశ ప్రజలంతా ముందుకొచ్చి టెస్టులు చేయించు కోవాలని పిలుపునిచ్చింది. 'హెచ్ఐవీ పరీక్ష వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని స్టార్మర్ హెచ్ఐవీ టెస్టు చేయించుకున్నారు. టెరెన్స్ హిగ్గిన్స్ సంస్థతో కలిసి ర్యాపిడ్ హోమ్ టెస్టు చేయించుకున్నారు' అని ఓ ప్రకటనలో పేర్కొంది. హెచ్ఐవీ పరీక్ష ఎంతో ముఖ్యమైనదని, ఇందులో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని స్టార్మర్ వెల్లడించారు. క్షణాల్లో జరిగిపోయే ఈ పరీక్షను వారం రోజులపాటు ఉచితంగా పొందవచ్చన్నారు. 2030 నాటికి కొత్త హెచ్ఐవీ కేసులు నమోదుకాకూడదనే లక్ష్యాన్ని చేరుకునేందుకు.. ప్రజలు ముందుకొచ్చి టెస్టు చేయించుకోవాలని కోరారు. 2030 నాటికి ఒక్క హెచ్ఐవీ కేసు నమోదు కాకూడదనే లక్ష్యానికి స్టార్మర్ కట్టుబడి ఉన్నట్లు ప్రధాని కార్యాలయం తెలిపింది. దీనికి సంబంధించి ఈ ఏడాదిలో ఒక యాక్షన్ ఎ÷-లాన్ సైతం రూపొందించినట్లు వెల్లడించింది.

ఉత్తేజిత దినపత్రిక



# తులం గోల్డ్‌పై లోన్ ఎంతొస్తుంది.. వడ్డీ ఎంత?



మీరు గోల్డ్ లోన్ తీసుకోవాలనుకుంటున్నారా? అయితే, కచ్చితంగా ఈ విషయాలు ముందే తెలుసుకోండి. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారంపై బ్యాంకులు ఎంత లోన్ ఇస్తాయి, వాటిపై వడ్డీ ఎంతుండొచ్చు అనే అంశాలను ఓసారి పరిశీలిద్దాం. బ్యాంకులు బంగారంపై లోన్ ఇవ్వడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తాయి. బంగారం తాకట్టు ఉంటుంది కాబట్టి సురక్షితమైన లోన్‌గా పరిగణిస్తాయి. ఎమర్జెన్సీగా డబ్బులు అవసరమైనప్పుడు వేగంగా లోన్ మంజూరయ్యే మార్గాల్లో గోల్డ్ లోన్ ఒకటిగా చెప్పవచ్చు. అయితే, గోల్డ్ లోన్ తీసుకునే ముందే కొన్ని విషయాలు తెలుసుకోవాలి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై బ్యాంకులు ఎంత రుణం ఇస్తాయి? వడ్డీ రేట్లు ఎంతుండొచ్చు? ఎలాంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయి అనే అంశాలను ఓసారి తెలుసుకుందాం.
చిన్న వ్యాపారుల వద్ద బంగారాన్ని తాకట్టు పెట్టి లోన్ తీసుకోవడం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వడ్డీ రేట్లు ఎక్కువగా ఉండడమే కాకుండా, మీ బంగారానికి భద్రత కూడా తక్కువే. అందువల్ల బంగారంపా రుణాలను పొందేందుకు బ్యాంకు లేదా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలను ఎంచుకోవడం మంచిది. వీటిలో ప్రాసెసింగ్ ఫీ ఉంటుందని గుర్తుంచుకోవాలి.

10 గ్రాములకు ఎంత లోన్ ఇస్తారు?

సాధారణంగా బ్యాంకులు 18 క్యారెట్ల నుంచి 24 క్యారెట్ల బంగారాన్ని తాకట్టుగా పెట్టుకుని లోన్ ఇస్తాయి. బంగారం విలువ కట్టేటప్పుడు ఆభరణాలపై ఉండే రాళ్లు, డిజైన్లను పరిగణనలోకి తీసుకోరు. బ్యాంకులు, బంగారం విలువపై 60 శాతం నుంచి 90 శాతం వరకు లోన్ వస్తుంది. అయితే, 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం 10 గ్రాములు బ్యాంకులో తనఖా పెట్టాలనుకున్నప్పుడు గరిష్ఠం స్థాయిలో లోన్ ఇచ్చేందుకు బ్యాంకులు మొగ్గు చూపుతాయి. బంగారం విలువలో 90 శాతం వరకు లోన్ రావచ్చు. ప్రస్తుతం 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.84 వేల పైన ఉంది. 90 శాతం లోన్ ఇస్తే మీకు రూ.87 వేల వరకు లోన్ వస్తుంది. అయితే, బంగారం రేటు రోజు రోజు మారుతుంది కాబట్టి మీరు తీసుకునే సమయంలో ఉన్న విలువ ఆధారంగా లెక్కించుకోవాల్సి ఉంటుంది. కొన్ని బ్యాంకులు 60 శాతమే ఇవ్వొచ్చు. వడ్డీ రేట్లు.. బ్యాంకులు ఎన్‌బీఎఫ్‌సీలు బంగారు రుణాలపై 8 నుంచి 26 శాతం వరకు వడ్డీ రేట్లను వసూలు చేస్తుంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ బ్యాంకులు, వ్యవసాయ ఖర్చుల కోసం తక్కువ వడ్డీ రేటుకే బంగారు రుణాలు ఇస్తాయి. అయితే, రుణ గ్రహీతలు వారి పేరు మీద ఉన్న భూమి శిస్తు రశీదులు చూపెట్టాలి. ఇతర రుణాలపై బ్యాంకులు చక్రవడ్డీ వసూలు చేస్తాయి. బంగారు రుణాలపై సాధారణ వడ్డీ మాత్రమే వసూలు చేస్తాయి. రుణ బకాయిలను నిర్ణీత వ్యవధిలో చెల్లించ కపోతే బ్యాంకులు వివిధ మార్గాల ద్వారా నోటీసులు పంపిస్తాయి. వాటికి గడువు తేదీలోగా స్పందించకపోతే బంగారాన్ని వేలం వేస్తాయి.

# ప్రభుత్వ బ్యాంక్ గుడ్‌న్యూస్.. పెరిగిన వడ్డీ రేట్లు..

దిగ్గజ ప్రభుత్వ బ్యాంకుల్లో ఒకటి కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను భారీగా పెంచుతున్నట్లు ప్రకటించింది. తక్కువ కాల వ్యవధులపై వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు నిర్ణయం తీసుకుంది. ఇది డిసెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు బ్యాంక్ తన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. లీడింగ్ పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. తన కస్టమర్లు సహా జనరల్ సిటిజెన్స్‌కు గుడ్‌న్యూస్ చెప్పింది. ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు పెంచేసింది. రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై అదే విధంగా.. రూ. 2 కోట్ల నుంచి రూ. 10 కోట్ల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఈ పెరిగిన వడ్డీ రేట్లు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం 2023, డిసెంబర్ 1 నుంచే అమల్లోకి వచ్చింది. బ్యాంకు ఎక్కువ టెన్యూర్ ఉన్న కాల వ్యవధులపై కాకుండా.. తక్కువ (షార్టర్ పీరియడ్) ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌కు సంబంధించి వడ్డీ రేట్లు పెంచింది. వీటిల్లో ఏ కాలపరిమితులపై ఎలా వడ్డీ ఇస్తుందో మనం చూద్దాం. రూ. 2 కోట్ల కంటే ఎక్కువ వ్యవధి డిపాజిట్లపై.. 46 నుంచి 90 రోజుల టెన్యూర్ ఉన్న వడ్డీ రేట్లను 5.25 శాతానికి చేర్చింది. 91



రోజుల నుంచి 179 రోజుల వ్యవధి ఉన్న ఎఫ్‌డీలపై 6 శాతానికి పెంచడం విశేషం. 180 రోజుల నుంచి 210 రోజుల వరకు కాలవ్యవధి ఉన్న బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 6.25 శాతానికి ఇదే సమయంలో 211 రోజుల నుంచి ఏడాది లోపు వ్యవధి ఉన్న డిపాజిట్లపై 6.50 శాతానికి వడ్డీ రేట్లను చేర్చింది. ఏడాది టెన్యూర్‌పై 7.25 శాతం వడ్డీ రేటు అమలు చేస్తోంది. రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్స్‌పై రెండేళ్ల వ్యవధి ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను పెంచింది. దీని కింద సూపర్ సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.9 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజెన్లకు 7.75 శాతం, సాధారణ ప్రజలకు 7.25 శాతం వడ్డీ వస్తుంది. ఈ వడ్డీ రేట్లను ఇతర బ్యాంకులతో పోల్చి చూద్దాం. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అక్టోబర్ 1న చివరిసారిగా వడ్డీ రేట్లను సవరించింది. ఇక్కడ వారం నుంచి పదేళ్ల వ్యవధి డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 3 శాతం నుంచి 7.20 శాతం వరకు వడ్డీ ఇస్తోంది. సీనియర్ సిటిజెన్లకు 3.50 శాతం నుంచి 7.75 శాతంగా ఉంది. ఎస్‌బీఐలో వడ్డీ రేట్లు ఫిబ్రవరి 15 నుంచి స్థిరంగా ఉన్నాయి. అక్కడ జనరల్ పబ్లిక్‌కు 3 నుంచి 7.10 శాతం వడ్డీ రేట్లు ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ వస్తుంది. ఇక యెస్ బ్యాంకులో చూసినట్లయితే ఇక్కడ సాధారణ ప్రజలకు 3.25 శాతం నుంచి 7.75 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇక సీనియర్ సిటిజెన్లకు ఇది 3.75 శాతం నుంచి 8.25 శాతంగా ఉంది. నవంబర్ 21 న చివరిసారి ఈ వడ్డీ రేట్లను సవరించింది బ్యాంక్.

# ఎస్‌బీఐ కీలక ప్రకటన..




ప్రభుత్వ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనితో ఇకపై సులభంగా పేమెంట్లు చేయొచ్చు. ఈ సర్వీసుల్ని ఉచితంగానే పొందొచ్చు కూడా. ఎస్‌బీఐకి దేశవ్యాప్తంగా కోట్లాది మంది కస్టమర్లు ఉన్న సంగతి తెలిసిందే.దిగ్గజ ప్రభుత్వ రంగ బ్యాంకు, అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటైన భారతీయ స్టేట్ బ్యాంక్.. తాజాగా తన కస్టమర్లకు శుభవార్త చెప్పింది. కొత్త సర్వీసులు అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని వల్ల చాలా మందికి ఊరట కలుగుతుందని చెప్పొచ్చు. ఇంతకీ ఈ బ్యాంక్ ఏ సర్వీసుల్ని తీసుకొచ్చిందనేది మనం ఇప్పుడు చూద్దాం. తాజాగా ఎస్‌బీఐ.. వర్చువల్ డెబిట్ కార్డు సర్వీసుల్ని అందుబాటులోకి తెచ్చింది. యోనో కస్టమర్లు ఇకపై ఈ సర్వీసుల్ని ఇప్పుడు ఇంటి దగ్గరి నుంచే పొందొచ్చు. యోనో యాప్ ద్వారా ఈ వర్చువల్ డెబిట్ కార్డును కూడా పొందొచ్చు.
ఫిజికల్ డెబిట్ కార్డు కోసం బ్యాంకుకు వెళ్లే పని లేకుండానే.. ఆన్‌లైన్‌లో ఈజీగా వర్చువల్ డెబిట్ కార్డు వస్తుంది. ఈ డెబిట్ కార్డు ఎలా పొందాలి? దీనితో కలిగే బెనిఫిట్స్ ఏంటి.. అనేది తెలుసుకోవడం ముఖ్యం. ఆ వివరాల్ని ఇప్పుడు తెలుసుకుందాం.
మీరు ఎస్‌బీఐకి చెందిన యోనో యాప్ వాడుతున్నారా? ఈ యాప్‌తో తక్షణమే వర్చువల్ డెబిట్ కార్డు జనరేట్ చేసుకోవచ్చు. దాని ద్వారా క్యాష్‌లెస్ ట్రాన్సాక్షన్స్ నిర్వహించుకోవచ్చు. అలాగే కాంటాక్ట్‌లెస్ పేమెంట్స్ కూడా చేయొచ్చు. ఇంకా కార్డు యూసేజ్ కస్టమైజ్ చేసుకోవ చ్చు. లిమిట్ సెట్ చేసుకునే వెసులుబాటు కూడా ఉంటుంది. రూపే, వీసా, మాస్టర్ కార్డ్ ఆప్షన్లలో లభిస్తుంది. మీరు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా ఈ వర్చువల్ డెబిట్ కార్డు వినియోగించుకోవచ్చు. ఈ వర్చువల్ డెబిట్ కార్డ్ క్షణాల్లో వస్తుంది. ఇ-కామర్స్ లావాదేవీల కోసం దీనిని ఉపయోగించుకోవచ్చు. కాంటాక్ట్ లెస్ పేమెంట్స్ చేసుకోవచ్చు. ట్రాన్సాక్షన్లను కూడా మొబైల్ ద్వారా చెల్లించవచ్చు. జీరో ఇష్యూయెన్స్ ఫీజు బెనిఫిట్ ఉంది. వార్షిక మెయింటెనెన్స్ ఛార్జీలు కూడా లేవు. ఎకో ఫ్రెండ్లీగా ఉంటుంది. మీరు యోనో యాప్ ఉపయోగిస్తున్నట్లయితే.. ఈ వర్చువల్ డెబిట్ కార్డ్ సేవలు పొందొచ్చు. ఎప్పుడు కావాలన్నా అప్పుడు ఈ సేవలు పొందే వీలుంటుంది. క్షణాల్లోనే కార్డును జనరేట్ చేసుకోవచ్చు.

# కుటుంబం మొత్తానికి ఒకే ఖాతా..



కుటుంబ సభ్యుల్లో ఎంత మంది ఉంటే దాదాపు అన్ని బ్యాంక్ అకౌంట్లు ఉంటాయి. దీంతో మినిమమ్ బ్యాలెన్స్, ఛార్జీలు, నిర్వహణ వంటి అంశాల్లో ఇబ్బందులు వస్తుంటాయి. వాటన్నింటికి పరిష్కారం చూపేందుకు బ్యాంక్ ఆఫ్ బరోడా పరివార్ అకౌంట్ తీసుకొచ్చింది. దీంతో 9 రకాల బెనిఫిట్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకుందాం. ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్త రంగ సేవింగ్స్, కరౌంట్ అకౌంట్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది. బీఓబీ పరివార్ అకౌంట్ పేరుతో కొత్త సేవలు తెచ్చింది. బ్యాంక్ ఆఫ్ బరోడా బీఓబీ కే సంగ్ త్యోహార్ కి ఉమాంగ్ ఫెస్టివల్ క్యాంపెయిన్‌లో భాగంగా ద మై ఫ్యామిలీ మై బ్యాంక్ సెగ్మెంట్ సేవలు తీసుకొచ్చింది. దీని ద్వారా కుటుంబంలోని సభ్యులందరి ఖాతాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి పలు బెనిఫిట్స్ అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఎవరి ఖాతాను వారు నిర్వహించుకుంటారు. కానీ, ఖాతాల్లో కనీస త్రైమాసిక బ్యాలెన్స్ అనేది గ్రూప్ లేదా కుటుంబం పరంగా లెక్కించనుంది బీఓబీ. దీంతో ఒక్కో ఖాతాలో కనీస బ్యాలెన్స్ నిర్వహించాల్సిన అవసరం ఉండదు. ఈ అంశంపై బ్యాంక్ ఆఫ్ బరోడా రిటైల్ లయబిలిటీస్, ఎన్‌ఆర్‌ఐ బిజినెస్ చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్ర సింగ్ నేగి పలు విషయాలు వెల్లడించారు. 'ఒకే కుటుంబంలోని సభ్యుల ఖాతాలు లేదా అనుబంధ కంపెనీల ఖాతాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా మా కస్టమర్లకు చాలా బెనిఫిట్స్ లభించనున్నాయి. బీఓబీ పరివార్ అకౌంట్ సెగ్మెంట్‌లో కుటుంబ సభ్యులందరు ఫ్యామిలీ బ్యాలెన్స్ మెయింటెనెన్స్ తో లాభపడతారు. దీంతో ప్రతి ఖాతాలో త్రైమాసిక సగటు బ్యాలెన్స్ ఉంచాల్సిన అవసరం ఉండదు. 115 ఏళ్ల బ్యాంక్ చరిత్రలో చూసుకుంటే ఒకే కుటుంబంలోని సభ్యులకు సేవందిస్తున్నాం. అర్హతలు ఇవే.. బ్యాంక్ ఆఫ్ బరోడా పరివార్ అకౌంట్ తీసుకోవాలంటే ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు లేదా గరిష్ఠంగా 6 మంది తీసుకోవచ్చు. అందులో జీవిత భాగస్వామి, తల్లిదండ్రులు, పిల్లలు, అత్తామామలు, మరదళ్లు, బావమర్దులు వంటి వారిని చేర్చుకోవచ్చు. అలాగే బీఓబీ పరివార్ కరెంట్ అకౌంట్ సెగ్మెంట్‌లో ప్రొప్రెయిటర్ షిప్, పార్ట్నర్ షిప్, ఎల్‌ఎల్‌పీ, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు వంటి వాటికి అర్హత ఉంటుంది. అవన్నీ ఒక గ్రూప్ కంపెనీ లేదా సిస్టర్ కంపెనీగా ఉండాలి. ఇందులో మూడు రకాల అకౌంట్స్ ఉంటాయి. డైమండ్, గోల్డ్, సిల్వర్ ఖాతాలు ఉంటాయి. ఆయా ఖాతాలను బట్టి మినిమమ్ బ్యాలెన్స్ ఉంటుంది.సేవింగ్స్ అకౌంట్.. డైమండ్ ఖాతాకు రూ.5 లక్షలు, గోల్డ్ ఖాతాకు రూ.2 లక్షలు, సిల్వర్ ఖాతాకు రూ.50 వేలు ఆపైన ఉండాలి. కరెంట్ అకౌంట్ డైమండ్ ఖాతాకు రూ.10 లక్షలు, గోల్డ్ ఖాతాకు రూ.5 లక్షలు, సిల్వర్ ఖాతాకు రూ.2 లక్షలు ఉండాలి.

# ఈ అందగత్తె మోడల్ అనుకునేరు..



ఈశాన్య రాష్ట్రం మిజోరాం సహా తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీలకు ఎన్నికలు జరిగి.. మూడు చోట్ల బీజేపీ, ఓ చోట కాంగ్రెస్, మరోచోట ప్రాంతీయ పార్టీ అధికారంలోకి వచ్చాయి. మిజోరాంలో జెడ్‌పీఎం విజయం సాధించింది. ఆ పార్టీ నుంచి ఓ అందమైన అమ్మాయి ఎమ్మెల్యేగా గెలిచారు. జోరాం పీపుల్స్ మూమెంట్ పార్టీ తరపున 32 ఏళ్ల బారిల్ వన్నెసంగి గెలుపొందారు. ఆమె అతి చిన్న వయస్కురాలైన మరో రికార్డు క్రియేట్ చేశారు. మిజోరాం శాసనసభ ఎన్నికల్లో జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ (జెడ్‌పీఎం) ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. మొత్తం 40 స్థానాలున్న మిజోరాంలో ఆ కూటమికి 27 సీట్లు దక్కాయి. ఇక, ఆ పార్టీ నుంచి రేడియో జాకీ 32 ఏళ్ల బారిల్ వన్నెహ్‌సాంగి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో అత్యంత చిన్న వయస్కురాలైన మిజోరాం ఎమ్మెల్యేగా ఆమె రికార్డు సృష్టించారు. ఐజ్వాల్ సౌత్-3 నియోజకవర్గం నుంచి వన్నెహ్‌సాంగి 1,414 ఓట్ల మెజార్టీతో ఎంఎన్‌ఎఫ్ అభ్యర్థిపై విజయం సాధించారు. మొత్తం ముగ్గురు మహిళలు విజయం సాధించగా.. వారిలో వన్నెహ్ ఒకరు. ఇన్‌స్టాగ్రామ్‌లో పాపులర్ అయిన రేడియో జాకీకి.. 2.5 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. మిజోరాం ఫలితాల తర్వాత ఆమె లింగ సమానత్వం గురించి గట్టిగా మాట్లాడారు. మహిళలు తమ అభిరుచి అనుగుణంగా ముందుకెళ్లాలని సాంగి సూచించారు. 'మనకు నచ్చినది, అభిరుచికి తగినది ఏదైనా చేయడం గురించి మన జెండర్ మనల్ని నిరోధించదని మహిళలందరికీ నేను చెప్పాలనుకుంటు న్నాను.. అది మనం మక్కువతో ఉన్నదాన్ని తీసుకోకుండా నిరోధించదు.. ఏ కమ్యూనిటీ లేదా సామాజిక వర్గాలతో సంబంధం లేకుండా వారికి ఇదే నా సందేశం.. వాళ్లు ఏదైతేనే చేపట్టాలనుకుంటున్నారో వారు దాని కోసం మాత్రమే ముందుకెళ్లాలి' అని తెలిపారు. విజయంపై మాట్లాడుతూ.. 'మార్పు కోసం ఓటు వేసిన ప్రజలకు నా గెలుపును అంకితం చేస్తున్నాను.. రంగాల వారీగా అభివృద్ధిని తీసుకురాగల పాలనా మార్పును ప్రజలు కోరుకున్నారు.. కాబట్టి, మాకు అనుకూలంగా ఓట్లు వేసిన ప్రజలందరికీ నేను ఈ విజయాన్ని ఆపాదిస్తాను.. వ్యక్తిగత ప్రయోజనాలు, బంధుప్రీతి, అవినీతికి దూరంగా ఉండి రాష్ట్ర అభివృద్ధి, అభివృద్ధి కోసం ఉమ్మడి సాధనలో అందరూ ముందుకు వచ్చి మాతో చేతులు కలపాలని నేను కోరుతున్నాను. నిజాయితీగా, నిక్కచ్చిగా ఉండండి' అని ఆమె పిలుపునిచ్చారు. ఇక, షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్ట్ హిల్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసిన వన్నెహ్‌సాంగి.. టీవీ ప్రజెంటర్‌గా కెరీర్ ప్రారంభించారు. రాజకీయాల్లోకి వచ్చి మున్సిపల్ ఎన్నికల్లో తొలిసారి పోటీచేశారు. ఐజ్వాల్ సిటీలో ఓ స్థానం నుంచి కార్పొరేటర్‌గా గెలిచారు. ఈ ఎన్నికల్లో జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ తరఫున ఎమ్మెల్యేగా పోటీచేసి గెలిచారు. కాగా, మిజోరాం ఎన్నికల్లో పోటీ చేసిన 174 మంది అభ్యర్థుల్లో 16 మంది మహిళలు మాత్రమే ఉన్నారు. వీరిలో ఇద్దరు రెండు నియోజకవర్గాల్లో పోటీ చేయడంతో 18 స్థానాల్లో మహిళా అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపడ్డారు.

# ఇంట్లోనే కూర్చుని సంపాదన అంటే నమ్మొద్దు.. 100కిపైగా వెబ్‌సైట్లపై కేంద్రం నిషేధం



భారత పౌరులకు ఆర్థికంగా నష్టం చేకూర్చేలా, భారతీయుల వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించేలా పలు మొబైల్ యాప్‌లు ఉన్నాయని, అందుకే వాటిపై నిషేధం విధించాలని నిర్ణయించామని ఈ ఏడాది మొదట్లో కేంద్రం తెలిపింది. ఇందులో భాగంగా 232 యాప్‌లను నిషేధించింది. వీటిలో బెట్టింగ్ యాప్‌లు కూడా ఉన్నాయి. కాగా, పార్ట్-టైమ్ ఉద్యోగాల పేరుతో జనాలను నిలువునా దోచుకుంటున్న పలువురి కేటుగాళ్ల ఆటకట్టించేందుకు మరో కీలక నిర్ణయం తీసుకుంది కేంద్ర ఐటీ శాఖ.
వ్యవస్థీకృత అక్రమ పెట్టుబడులు, టాస్క్-ఆధారిత పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ తరహా మోసాలకు పాల్పడుతున్న వెబ్‌సైట్లపై చర్యలకు ఉపక్రమించింది. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సిఫార్సుల మేరకు దాదాపు 100కుపైగా వెబ్‌సైట్లను కేంద్ర ఐటీ సమాచార ప్రసార శాఖ నిషేధించింది. ఈ మేరకు బుధవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ వెబ్‌సైట్లను విదేశీ వ్యక్తులు నిర్వహిస్తున్నారని అందులో పేర్కొంది.
వ్యవస్థీకృతంగా అక్రమ పెట్టుబడులు, పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో జరుగుతున్న ఆన్‌లైన్ నేరాలపై హోం శాఖకు చెందిన ఇండియన్ సైబర్‌క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ (%×4జ%) విభాగం రంగంలోకి దిగింది. ఇందులో భాగంగానే గతవారం ఈ తరహా మోసాలకు పాల్పడుతున్న కొన్ని వెబ్‌సైట్లను గుర్తించి.. వాటిని తక్షణమే నిషేధించాలని సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఐటీ శాఖ తమ ప్రత్యేక అధికారాలతో 100కి పైగా వెబ్‌సైట్లపై నిషేధించింది. ఆర్థిక నేరాలను ప్రోత్సహిస్తున్న ఈ సైట్లను విదేశీ వ్యక్తులు నిర్వహిస్తున్నారని వెల్లడించింది.
డిజిటల్ ప్రకటనలు, చాట్ మెసెంజర్స్, రెంటెడ్ అకౌంట్లను వినియోగించి వీరు తమ కార్యకలాపాలను సాగిస్తున్నట్లు గుర్తించింది. ఆర్థిక మోసాల ద్వారా వచ్చిన సొమ్మును క్రిప్టో కరెన్సీ, విదేశీ ఏటీఎం కార్డులు, ఇంటర్నేషనల్ ఫిన్‌టెక్ కంపెనీల సాయంతో మనీల్యాండరింగ్‌కు పాల్పడుతున్నట్టు తాము గుర్తించామని ఐటీశాఖ పేర్కొంది. అయితే, నిషేధించిన వెబ్‌సైట్ల వివరాలను మాత్రం కేంద్రం వెల్లడించలేదు.
ఈ సందర్భంగా పార్ట్‌టైం జాబ్‌లు పేరుతో జరుగుతున్న మోసాలపై కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు చేసింది. 'ఇంట్లోనే కూర్చుని సంపాదన' వంటి ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు ఆకట్టుకుంటారని, రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు, నిరుద్యోగులను ఎక్కువగా టార్గెట్ చేస్తారని తెలిపింది. 'అలాంటి ప్రకటన క్లిక్ చేయగానే.. వారి ఏజెంట్లు వాట్సప్, టెలిగ్రామ్ వంటి మాధ్యమాల్లో వినియోగదారులతో మాట్లాడుతారు. వీడియోలు లైక్ చేయడం, సబ్‌స్క్రైబ్ చేయడం, రేటింగ్ ఇవ్వడం వంటి టాస్క్‌లు చేసి ఇంట్లోనే కూర్చుని డబ్బు సంపాదించొచ్చు అంటూ బుట్టలో వేసుకుంటారు. ముందు కొంత కమిషన్ ఇచ్చి.. ఆ తర్వాత లాభాల ఆశజూపి పెట్టుబడి మోసాలకు పాల్పడుతారు' అని కేంద్రం తెలిపింది. ఇలాంటి మోసాల పట్ల జనం చాలా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. తెలియని వ్యక్తులతో ఆర్థిక లావాదేవీలు చేయొద్దని సూచించింది.ఇటీవల ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ మహాదేవ్ వివాదం నేపథ్యంలో అక్రమంగా బెట్టింగ్‌కు పాల్పడుతోన్న 22 యాప్‌లు, వెబ్‌సైట్లను కేంద్రం నిషేధం విధించిన విషయం తెలిసిందే. వాటిలో మహదేవ్, రెడ్డీఅన్నప్రెస్టోప్రో వంటి యాప్‌లు ఉన్నాయి. ఈ ఏడాది తొలినాళ్లలో చైనా సహా 230కిపై యాప్‌లు, వెబ్‌సైట్‌లను నిషేధించింది.

# దేశంలోని మెజార్టీ హత్యల వెనుక ప్రధాన ఉద్దేశాలివే..

జాతీయ నేర గణాంకాల విభాగం గతేడాది దేశంలో జరిగిన హత్యలు, ప్రమాదాలు సహా పలు నేరాలకు సంబంధించిన నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం.. ముందు రెండేళ్లతో పోల్చితే గతేడాది హత్య కేసులు తగ్గడం సానుకూల అంశం. అయితే, దేశంలో జరుగుతున్న హత్యల వెనుక సాధారణ ఉద్దేశాలే అధికంగా ఉన్నాయని చెప్పింది. తర్వాతి స్థానంలో వ్యక్తిగత వైరం, అక్రమ సంబంధాలు, ప్రేమ వ్యవహారాలు వంటవి ఉన్నట్టు నివేదిక తెలిపింది.
దేశంలో జరుగుతున్న హత్యల వెనుక అత్యంత సాధారణ కారణాలను నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్బీ) తాజా నివేదిక వెల్లడించింది. గతేడాది దేశంలో 28,522 హత్య కేసులు నమోదుకాగా.. రోజువారీ సగటు 78గా ఉందని తెలిపింది. అయితే, 2020,2021 సంవత్సరాలతో పోల్చితే హత్య కేసులు తగ్గడం కాస్త ఊరట కలిగించే అంశం. క్రైమ్ ఇన్ ఇండియా 2022 నివేదిక ప్రకారం.. 2021లో 29,272, 2020లో 29,193 కేసులు నమోదయ్యాయి. దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర్ ప్రదేశ్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంది. గతేడాది అక్కడ 3,491 ఎఫ్ఐఆర్‌లు నమోదుకాగా.. తర్వాతి బిహార్ (2,930), మహారాష్ట్ర (2,295), మధ్యప్రదేశ్ (1,978), రాజస్థాన్ (1,834), పశ్చిమ్ బెంగాల్ (1,696) నిలిచాయి.
అత్యల్పంగా సిక్కిమ్‌లో 9, నాగాలాండ్ 21,



మిజోరాం 31, గోవా 44, మణిపూర్‌లో 47 కేసులు నమోదయ్యాయి. కేంద్రపాలిత ప్రాంతాల విషయానికి వస్తే ఢిల్లీలో 509 హత్య కేసులు నమోదుకాగా.. జమ్మూ కశ్మీర్ (99), పుదుచ్చేరి (30), చండీగఢ్ (18), దాద్రానగర్ హవేలీ, డామన్ డయ్యూ (16), అండమాన్ నికోబార్ దీవులు (7), లడఖ్ (5), లక్షద్వీప్ (0)గా ఉన్నాయి. హత్యకు గురైనవారిలో 95.4 శాతం మంది 20 దాటిన పెద్దవాళ్లే. మొత్తం బాధితుల్లో 8,125 మంది మహిళలు కాగా, పురుషులు 70 శాతం మంది ఉన్నారు. గతేడాది హత్యకు గురైన వారిలో తొమ్మిది మంది థర్డ్ జెండర్లు కూడా ఉన్నారు. 2022లో అత్యధిక హత్య కేసుల్లో 9,962 కేసులతో 'వివాదాలే' కారణమని డేటా వెల్లడించింది. మహారాష్ట్రలో అత్యధికంగా 1,130 కేసులు కాగా.. తర్వాతి తమిళనాడు (1,045), బీహార్ (980), మధ్యప్రదేశ్ (726), ఉత్తరప్రదేశ్ (710) వివాదాల కేసులు నమోదయ్యాయి.
గతేడాది వివాదాల తర్వాత 'వ్యక్తిగత పగ లేదా శత్రుత్వం' కారణంగా జరిగిన హత్య కేసులు ( 3,761) ఉన్నాయి. ఈ జాబితాలో బీహార్ (804), మధ్యప్రదేశ్ (364), కర్ణాటక (353) అగ్రస్థానంలో నిలిచాయి.
%చీజ=దీ% డేటా ప్రకారం వరకట్నం, క్షుద్రపూజలు, నరబలి మత, కులతత్వం, రాజకీయ కారణాలు, వర్గ వైరుధ్యం, పరువు హత్య, ప్రేమ వ్యవహారాలు ఇతర ఉద్దేశాలు ఉన్నాయి. కుటుంబ వివాదాలు, అక్రమ సంబంధాలు, తీవ్రవాదం/ తిరుగుబాటు, దోపిడీలు, ముఠా వైరం, ఆస్తి/ భూమి తగాదాలు, చిన్న చిన్న తగాదాలు కూడా 2022లో హత్యలకు కారణమయ్యాయి. ప్రధాన నగరాల విషయానికి వస్తే అత్యధిక హత్యలతో ఢిల్లీ అగ్రస్థానంలో ఉండగా.. తర్వాత ముంబయి ఉన్నాయి. సురక్షిత నగరాల్లో కోల్‌కతా, పుణే, హైదరాబాద్ నిలిచాయి.



# ఈ పేస్టుతో దంతాలు తెల్లగా మారతాయట..







దంతాల ఆరోగ్యాన్ని కాపాడడంలో టూత్‌పేస్ట్ కీ రోల్ పోషిస్తుంది. దీని కోసం కాస్ట్లీ టూత్ పేస్ట్, పౌడర్ వంటివి వాడాల్సిన పనిలేదు. దంతాల సమస్య రాకుండా ఉండేందుకు మళ్ళీ డెంటల్ హాస్పిటల్కి వెళ్తాం. దంతాలు స్ట్రాంగ్, హెల్దీగా ఉండాలంటే దానికి కొన్ని టిప్స్ పాటించాలి. ఈ మధ్యకాలంలో వచ్చే టూత్‌పేస్టులు, పౌడర్స్ కెమికల్స్‌తో తయారవుతున్నాయి. వీటి బదులు ఇంట్లోనే మనం నేచురల్‌గా పేస్ట్, పౌడర్స్ తయారు చేయొచ్చు. అదెలానో తెలుసుకోండి.

కావాల్సిన పదార్థాలు.. ఈ పౌడర్ తయారు చేసేందుకు మూడు పదార్థాలు అవసరం. అవి పటిక, లవంగాలు, బేకింగ్ సోడా కావాలి. వీటితో పేస్టుని ఈజీగా తయారు చేయొచ్చు.


తయారీ విధానం.. ముందుగా పాన్ పెట్టి వేడి చేయాలి. ఇందులో పటిక వేసి వేడి చేయాలి. ఇది కరగనివ్వాలి. ఇప్పుడు దీనిని మిక్సీ జార్‌లో వేయాలి. పాన్‌లో ఆరు నుంచి ఎనిమిది లవంగాలు వేసి వేయించాలి. వీటిని గ్రైండర్‌లో వేసి రెండింటినీ మెత్తగా మిక్సీ పట్టాలి. ఇప్పుడు ఈ మిశ్రమంలో రెండు టేబుల్ స్పూన్ల బేకింగ్ సోడా వేసి కలపాలి. దీనిని జార్‌లో స్టోర్ చేసి వాడుకోవచ్చు.

ఈ టూత్‌పేస్టుతో లాభాలు.. ఈ పేస్టుని వాడడం వల్ల క్యావిటీస్ తగ్గుతాయి. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. దీంతో పళ్ళు తోమితే క్యావిటీస్ తగ్గుతాయి. దంతాల చుట్టూ ఉండే చిగుళ్ళు గట్టి పడతాయి.

చిగుళ్ళ రక్తస్రావం.. ఈ టూత్ పౌడర్ వాడితే చిగుళ్ళ నుండి రక్తస్రావం తగ్గుతుంది. ఎందుకంటే ఇందులో వాడే హీలింగ్ గుణాలు, లవంగాలు దంతాలను బలంగా మారుస్తాయి.

దంతాల తెలుపు.. చాలా మందికి దంతాల పసుపు రంగులోకి మారతాయి. మనం తినే ఆహారం కారణంగా పళ్ళు పసుపు రంగులోకి మారతాయి. అలాంటి సమస్యని దూరం చేసేందుకు బేకింగ్ సోడా దంతాలను తెల్లగా మారుస్తాయి. వీటితో పాటు.. ఈ పేస్టుని వాడడం వల్ల మన దంతాల్లో పేరుకుపోయిన సూక్ష్మక్రిములని దూరం చేసి నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బేకింగ్ సోడా నురగని తీసుకొస్తుంది. అందుకే ఈ పేస్టుని వాడొచ్చు. దీని వల్ల దంతాలలో ఉన్న సూక్ష్మ క్రిములు దూరమవుతాయి. ఈ పేస్టులో లవంగాల గుణాలు ఉన్నాయి. కాబట్టి, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్‌ని దూరం చేసే యాంటీ సెప్టిక్‌గా పనిచేస్తాయి. ఈ కారణంగానే చాలా బ్రాండెడ్ టూత్‌పేస్టు, మౌత్ వాషెస్‌లో లవంగాలు వాడతారు. మీరు ఎప్పుడు ఫుడ్ తిన్నా ఉదయం, సాయంత్రం రెండు సార్లు పళ్ళు తోమడం అలవాటు చేసుకోండి. దీంతో మీ దంతాలు క్లీన్ అవుతాయి. దంతాలు పసుపు రంగులోకి మారకుండా ఉంటాయి.

# మేకప్ నుంచి మీ చర్మాన్ని రక్షించుకోవడానికి..

మేకప్ అంటే అమ్మాయిలకు ఎంతిష్టమో స్పెషల్‌గా చెప్పనవరం లేదు. పార్టీలు, ఫంక్షన్స్ ఉన్నప్పుడైతే మేకప్ తప్పని సరి. ఇష్టంతోనే కాదు.. కొందరు వృత్తిలో భాగంగానూ రోజూ మేకప్ వేసుకోవలసి ఉంటుంది. రోజూ మేకప్ వేసుకుంటే.. అది చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మేకప్ ఉత్పత్తుల్లో కెమికల్స్ కారణంగా చర్మం దెబ్బతింటుంది. మేకప్ కారణంగా చర్మం పొడిబారడం, మొటిమలు, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ప్రీ, పోస్ట్ మేకప్ తీసుకుంటే.. మేకప్ నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. చర్మాన్ని మేకప్ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

సరైన బేస్ ఎంచుకోండి.. మీ రు మేకప్ వేసుకునేముందు, చర్మానికి సరైన బేస్ అప్లై చేయడం చాలా ముఖ్యం. పగటిపూట.. ఫౌండేషన్,క్రీమ్‌ను ధరించే ముందు ప్రైమర్ లాంటి ముగింపుని ఇచ్చే మాయిశ్చరైజర్‌లు, సన్‌స్క్రీన్‌లు అప్లై చేసుకోవడం చాలా ముఖ్యం. సాయంత్రం పూట మేకప్ వేసుకుంటుంటే.. నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌లను ఉపయోగించి చర్మాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం, దాని తర్వాత.. మేకప్ ఎక్కువసేపు ఉండటానికి.. జెల్ ఆధారిత ప్రైమర్‌ను అప్లై చేయండి.

హానికరమైన పదార్థాలకు దూరంగా ఉండండి.. మేకప్ ఉత్పత్తులకు రంగు, సువాసన ఇవ్వడానికి వాటిలో విషపూరితమైన కెమికల్స్ వాడే అవకాశం ఉంది. ఈ కెమికల్స్ మీ చర్మానికి హాని చేస్తాయి. మీ మేకప్ ఉత్పత్తులలో హానికరమైన కెమికల్స్ లేకుండా జాగ్రత్తపడండి. పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్, పాదరసం, థాలేట్స్, సీసం, సమ్మేళనాలు ఎండోక్రైన్ వ్యవస్థలు, సంతానోత్పత్తికి అంతరాయం కలిగిస్తాయి. ఈ కెమికల్స్ కారణంగా.. క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతుంది. మీరు సాధ్యమైనంత వరకు సహజ ఉత్పత్తులు వాడటానికి ప్రయత్నించండి. మీ చర్మానికి మాత్రమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా సురక్షితమైన మేకప్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం.

మేకప్ బ్రష్‌లను శుభ్రం చేయండి.. మేకప్ అప్లై చేయడానికి ఉపయోగించే బ్రష్‌లు, స్పాంజ్‌లు, అప్లికేటర్‌లను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ మేకప్ బ్రష్‌లను యాంటిసెప్టిక్ లిక్విడ్ సబ్బుతో డీప్ క్లీన్ చేయాలి. బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్ ఉపయోగించి స్పాంజ్‌లను శుభ్రం చేసుకోవాలి. స్పాంజ్‌లను బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవచ్చు. ఇవి స్పాంజ్‌ల నుంచి కన్సీలర్, ఫౌండేషన్ మరకలను తొలగిస్తుంది. ప్రతిరోజూ మేకప్ వేసుకునే వారు.. వారానికి రెండుసార్లు మేకప్ బ్లష్‌లను శుభ్రం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్రష్‌లు, స్పాంజ్‌లను





ఆరబెట్టడానికి హెయిర్‌డ్రైర్‌ను ఉపయోగించవచ్చు.

మేకప్ శుభ్రంగా రిమూవ్ చేయండి.. మేకప్‌ను సరిగ్గా రిమూవ్ చేయకపోతే.. చర్మ సమస్యలు ఎదురవుతాయి. మేకప్ తొలగించుకునే క్రమంలో రిమూవర్ ఉపయోగించినా.. గట్టిగా రుద్దుతూ మరీ శుభ్రం చేసుకుంటారు కొంతమంది. అయితే ఇలా చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే ప్రమాదమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. అందుకే నెమ్మదిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చర్మానికి జిడ్డుగా అతుక్కుపోయిన మేకప్‌ను ముందుగా కరిగించాల్సి ఉంటుంది. ఇందుకోసం మేకప్‌ను తొలగించే క్లెన్సర్లు బయట దొరుకుతాయి. ఒక కాటన్ ప్యాడ్‌పై ఈ రిమూవర్‌ను వేసి ముఖమంతా అప్లై చేయాలి. కాస్త ఎక్కువగా మేకప్ వేసిన భాగంలో ఈ కాటన్‌ని కొన్ని సెకన్ల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల మేకప్ కరిగిపోతుంది. అప్పుడు తొలగించడం సులభమవుతుంది. ఆ తర్వాత.. ఒక టీస్పూన్ కొబ్బరినూనెను చేతుల్లోకి తీసుకొని ముఖానికి, మెడకు బాగా పట్టించి 2-3 నిమిషాల తర్వాత కాటన్ ప్యాడ్లతో తుడిచేసుకుంటే సరి. లిప్‌స్టిక్‌ను సైతం కొబ్బరినూనెతో ఇలాగే తొలగించుకోవచ్చు.

తేమనందించండి.. కొన్ని రకాల మేకప్ రిమూవర్స్ చర్మంలోని సహజసిద్ధమైన నూనెల్ని తొలగిస్తాయి. తద్వారా చర్మం పొడిబారిపోతుంది. ఇలాంటప్పుడు మేకప్ తొలగించుకొని, ముఖం శుభ్రం చేసుకున్న తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి. ఇక పెదాలకు లిప్‌బామ్, కళ్లకు ఐ క్రీమ్.. వంటివీ ఆయా భాగాల్ని తేమగా ఉంచేందుకు తోడ్పడతాయి.

# వండిన తర్వాత మాత్రమే తినాలి..








పచ్చి కూరగాయలు తింటే.. ఆరోగ్యానికి మంచిదా..? ఉడకబెట్టిన కూరగాయలు తింటే.. మంచిదా? అనే ప్రశ్న చాలామందికి ఉంటుంది. చాలామంది పచ్చికూరగాయల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయనే ఉద్దేశంతో.. పచ్చికూరగాయలు తింటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ఉంటారు. కొన్ని కూరగాయలు వండితే.. వాటిలోని పోషకాలు తగ్గుతాయి. అయితే, కొన్ని కూరగాయలు ఉడికిస్తే.. అవి ఆరోగ్యంగా మారతాయి. వాస్తవానికి, అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, వండిన ఆహారంతో కూడిన ఆరోగ్యకరమైన డైట్ అనుసరించే వ్యక్తులు పచ్చి ఆహారాన్ని అనుసరించే వారి కంటే ఎక్కువ పోషకాలను గ్రహించారు. కొన్ని ఆహార పదార్థాలు కచ్చితంగా ఉడకబెట్టి తినాలని నిపుణులు అంటున్నారు. పాలకూర.. పాలకూర పోషకాల స్టోర్ హౌస్ అని చెప్పొచ్చు. పాలకూరలో దాదాపు 13 రకాల యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి క్యాన్సర్ ముప్పు నుంచి రక్షిస్తాయి. పాలకూరలో ఆక్సాలిక్ యాసిడ్ కూడా ఉంటుంది, ఇది ఐరన్, కాల్షియం శోషణను అడ్డుకుంటుంది. ఆక్సాలిక్ యాసిడ్ అధిక ఉష్ణోగ్రతల వద్ద విచ్ఛిన్నమవుతుంది, ఇది పోషకాల శోషణను సులభతరం చేస్తుంది. పాలకూర పచ్చిగా తినడం కంటే.. ఉడకబెట్టి తినడమే మంచిది.

చిలగడదుంప.. హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రకారం, చిలగడదుంపలను ఉడకబెట్టడం వల్ల బీటా-కెరోటిన్ స్థాయిలు ఎక్కువవుతాయి. అంతేకాదు, దీనిలోని పోషకాలు శరీరం మరింత సమర్థవంతంగా గ్రహించుకుంటుంది. అందుకే చిలగడదుంపను ఉడకబెట్టి తింటేనే మంచిదని నిపుణులు అంటున్నారు.

పుట్టగొడుగులు.. పుట్టగొడుగులలో ఎర్గోథియోనిన్ అనే యాంటీఆక్సిడెంట్ సమృద్ధిగా ఉంటుంది. ఇది పుట్టగొడుగులు ఉడికించినప్పుడు విడుదల అవుతుంది. ఈ యాంటీఆక్సిడెంట్లు "ఫ్రీ రాడికల్స్" విచ్ఛిన్నం చేయడంలో సహాయపడతాయి, ఆక్సీకరణ ఒత్తిడి నుంచి శరీర కణాలను రక్షిస్తుంది. గ్రీన్ బీన్స్‌లో లెక్టిన్లు ఉంటాయి, ఇది వివిధ జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. వీటిని ఉడికిస్తే.. లెక్టిన్‌లు న్యూట్రల్ అవ్వడమే కాదు.. త్వరగా జీర్ణం అవుతాయి, యాంటీఆక్సిడెంట్ కంటెంట్ మెరుగుపడుతుంది, రుచి కూడా పెరుగుతుంది న్యూట్రిషన్ రీసెర్చ్ జర్నల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం.. వంకాయను ఉడికిస్తే.. దానిలో పోషకాలు బైల్ యాసిడ్‌లతో కలిసి బంధించబడతాయి. లివర్ కొలెస్ట్రాల్‌ను మరింత సులభంగా విచ్ఛిన్నం చేస్తుంది.

# బియ్యంపిండిని ఇలా అప్లై చేస్తే ఫేస్ గ్లాసీ స్కిన్‌లా మెరుస్తుంది..







పాలు.. ఇవి ఆరోగ్యానికి మాత్రమే మంచిదని చాలా మంది అనుకుంటారు. అయితే, పాలని వాడడం వల్ల అందం కూడా మెరుగవుతుంది. అందులో ముఖ్యంగా బియ్యపిండి. ఈ రెండింటిని కలిపి రాస్తే ఫేస్ క్లీన్ అయి మంచి గ్లో వస్తుంది. అంతే కాకుండా గ్లాసీ స్కిన్ మీ సొంతమవుతుంది. మరి ఈ రెండింటితో కలిపి ఫేస్ మాస్క్‌ని రెడీ చేసుకోవచ్చు.

బియ్యం పిండి.. కొరియన్ స్కిన్ కేర్‌లో రైస్, రైస్ ఫ్లోర్ చాలా ముఖ్యం. ఈ రైస్ పౌడర్‌ని సరైన విధంగా రాస్తే స్కిన్ మెరుస్తుంది. బియ్యం పిండిలో అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇవి చర్మంలో తేమని అలానే వుంచుతుంది. బియ్యం పిండిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా స్కిన్ ఇన్ఫెక్షన్‌ని దూరం చేస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ కణాల డ్యామేజ్‌ని దూరం చేస్తాయి. ఇది ముడతలని తగ్గిస్తుంది.

పాలు.. పాలలో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. పాలు మంచి హైడ్రేటర్. చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి. చర్మం పొడిబారినట్లు అనిపిస్తే ముఖానికి పాలు రాయాలి. పాలలో యాంటీ ఆక్సిడెంట్స్ చర్మంపై ముడతలు, వయస్సు తాలుకూ మచ్చల్ని తగ్గిస్తాయి. పాలలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇది స్కిన్ ఇన్ఫెక్షన్స్‌ని దూరం చేస్తాయి. పాలలోని యాంటీ ఆక్సిడెంట్స్ సూర్యుని నుంచి వచ్చే హానికర యూవీ కిరణాల నుండి చర్మాన్ని కాపాడుకోవచ్చు. మొటిమలు వంటి చర్మ సమస్యల్ని దూరం చేస్తాయి.

మాస్క్ ఎలా చేయాలంటే.. ఈ మాస్క్ ఎలా చేయాలంటే ముందుగా గ్లాసు పాలు తీసుకోండి. ఫ్యాట్ మిల్క్ అయితే మంచిది. ఆ తర్వాత ఓ గిన్నెలో మూడు టీ స్పూన్ల బియ్యపిండి వేసి సరిపడా పాలు వేసి వేడి చేయాలి. ఇది చక్కగా క్రీమ్ అయ్యే వరకూ అలానే ఉంచండి. కలుపుతూనే ఉండాలి. అడుగంట కుండా చూసుకోండి. ఇప్పుడు ముఖాన్ని క్లీన్ చేసి ముఖానికి అప్లై చేయాలి. 15 నిమిషాల తర్వాత క్లీన్ చేయాలి. ఇలా చేయడం వల్ల మచ్చలు తగ్గి చర్మాన్ని గ్లాసీ స్కిన్ ఉండేలా చేస్తుంది. అయితే, మీకు ఏదైనా అలర్జీ ఉంటే ముందుగా స్కిన్ స్పెషలిస్ట్‌ని కలిసి సలహా అడగాలి. అదే విధంగా మీరు ప్యాచ్ టెస్ట్ చేశాకే ఈ ప్యాక్ ట్రై చేయడం మంచిది. మీకు ఓకే అనుకుంటే ప్యాక్ అప్లై చేసి క్లీన్ చేయండి.

# పిల్లల్ని ఇలా చదివిస్తే ఫుల్ మార్కులొస్తాయి..







చాలా మంది పేరెంట్స్ పిల్లలు ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని ఆరాటపడతారు. అందుకోసం పిల్లల్ని ఇంట్లో చదివిస్తారు. ఇంట్లో పిల్లలు బాగా చదివినా పిల్లలకి పరీక్షల్లో ఎక్కువ మార్కులు రావు. దాంతో పిల్లలకి పరీక్షలంటే పెద్దలే ఎక్కువగా భయపడతారు. ఎగ్జామ్స్ డేట్ వచ్చినప్పట్నుంచి ఎగ్జామ్స్, రిజల్ట్స్ టైమ్ వరకూ వారు పడే టెన్షన్ అంత ఇంత కాదు. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే కచ్చితంగా పిల్లలు ఎగ్జామ్స్‌లో ఎక్కువ మార్కులు తెచ్చుకుంటారు.

క్రమశిక్షణ.. పిల్లలు మార్కులు తెచ్చుకోవాలంటే బాగా చదివితే సరిపోదు. పిల్లలకి క్రమశిక్షణ ఉండేలా చూసుకోవాలి. అది వారి బ్రెయిన్‌పై కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. దీని వల్ల వారి జ్ఞాపకశక్తిని మెరుగ్గా చేస్తుంది. అదే విధంగా, ప్రతి పనికి ఓ టైమ్పెట్టండి. చదవడానికి ఓ టైమ్, తినడానికి ఓ టైమ్ ఆడుకోవడం, నిద్రపోవడం, ఇలా ప్రతి పనికి ఓ పని పెట్టండి. దీని వల్ల వారు నేర్చుకున్న ప్రతి ఒక్క పనిని కచ్చితంగా గుర్తుపెట్టుకుంటారు.

గోల్.. పిల్లలకి చిన్నతనం నుంచి మంచి లక్ష్యాలు ఉండేలా చూసుకోండి. వారి అభిరుచి ఏంటో తెలుసుకుని వారు ఏమనుకోవాలనుకుంటున్నారో కనుక్కొని అందుకు తగ్గట్లుగా వారు ఎదిగేలా మీరు వారిని ట్రెయిన్ చేయండి. ఆయా రంగాల్లో ఎక్స్‌పర్ట్స్ గురించి చెప్పడం, వారి గోల్స్ రీచ్ అవ్వడానికి ఏమేం చేశారో తెలియజేయాలి. దీని వల్ల వారికి ముందు నుంచే సరైన అవగాహన ఉంటుంది

టైమ్.. టైమ్ కూడా చాలా ముఖ్యం. మనం ఎంత బాగా టైమ్‌ని వాడితే రిజల్ట్ అంత బావుంటుంది. అంతే కానీ, ఎక్కువసేపు చదివితే ఎక్కువగా మార్కులు వస్తాయని అనుకోవద్దు. కచ్చితంగా వారికి మధ్యమధ్యలో బ్రేక్ ఇవ్వాలి. వారికి కొంత సమయం చదవాలి. కొద్దిసేపు బ్రేక్ తీసుకోండని చెప్పండి. ఈ లోపు వారు ఏమేం చదువుకోవాలో ముందుగానే ఓ టైమ్‌ని ప్రిపేర్ చేసుకుంటారు...

మంచి వాతావరణం.. పిల్లలు మంచి ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా చూడండి. వారు చదువుకునేటప్పుడు ఎలాంటి శబ్దాలు, గొడవలు లేకుండా చూడండి. దీంతో వీరు ఏకాగ్రత కోల్పోకుండా చదువుకుంటారు. పిల్లలు చదివేటప్పుడు ఎక్కువ సౌండ్ లేకుండా చూడండి.

షార్ట్ కట్స్.. నేటి కాలంలో ఇంటర్నెట్‌లో షార్ట్‌కట్స్ గురించి చెబుతున్నారు. ఇది ముందుగా మీరు తెలుసుకుని ఈజీగా వారు అర్థమయ్యే విధంగా షార్ట్ కట్స్ ఉపయోగించేలా చూడండి. దీంతో వారు త్వరగా మర్చిపోరు. పరీక్షల్లో కూడా మార్కులు ఎక్కువగా వస్తాయి.

# పెరుగులో కలిపి తింటే బెల్లీ ఫ్యాట్ తగ్గుతుందట..





పెరుగులో ఈ పొడి కలిపి తింటే బెల్లీ ఫ్యాట్, బరువు తగ్గుతుందట..

పెరుగు ఆరోగ్యానికి చాలా మంచిది. రెగ్యులర్‌గా వీటిని తినడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అయితే, పెరుగు తినడం వల్ల బెల్లీ ఫ్యాట్‌ని కూడా తగ్గించుకోవచ్చు. బరువు కూడా తగ్గుతారు. దానికోసం పెరుగులో జీలకర్ర కలిపి తింటే చాలా మంచి బెనిఫిట్స్ ఉంటాయని చెబుతున్నారు నిపుణులు. అసలు ఇది ఎలా పనిచేస్తుందో చూద్దాం.

పెరుగు, జీలకర్ర.. పెరుగు, జీలకర్రని ప్రతి ఒక్కరూ ఇళ్ళల్లో వాడతారు. ఇవి రెండూ ఆరోగ్యానికి మంచివే. పెరుగులో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఈ కొవ్వుని బరువు తగ్గడానికి చాలా మంచిది. జీలకర్రలో జీవక్రియలో బలంగా చేసి ఫ్యాట్‌ని తగ్గిస్తుంది. అందుకే జీలకర్ర నీరు తాగడం మంచిది. పెరుగు, జీలకర్రని కలిపితే అందులోని పోషకాలు రెంట్టింపు అవుతాయి. అందుకే కొద్దిగా పెరుగులో కొద్దిగా జీలకర్ర వేయాలి. దీనిని అలా అయినా వేయొచ్చు. లేదా పొడిలా చేసి వేయాలి. రెండు వేర్వేరు తినడం కంటే రెండింటిని కలిపి తింటే చాలా వరకూ బరువు తగ్గుతారని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అధ్యయనంలో తేలింది. పెరుగులో జీలకర్రని కలిపితే ఫ్యాట్ ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కొలెస్ట్రాల్‌ని పెంచే ట్రైగ్లిజరైడ్స్‌ని తగ్గించడంలో కూడా ఇది మంచిది. ఇది డయాబెటిస్‌ని తగ్గిస్తుంది. వీటి కారణంగానే బరువు పెరుగుతారు. కాబట్టి, పెరుగు జీలకర్ర వీటిని తగ్గిస్తాయి.

జీర్ణక్రియ.. ఈ రెండింటిని కలిపి తింటే జీర్ణ సమస్యలకు కూడా దూరమవుతాయి. పెరుగు మంచి బ్యాక్టీరియాని పెంచుతుంది. ఈ రెండూ గ్యాస్ అసిడిటీ సమస్యల నుంచి బయటపడేందుకు హెల్ప్ చేస్తాయి. పెరుగు జీర్ణమవ్వడానికి కొంత సమయం పడుతుంది. అందుకే రాత్రుళ్ళు పెరుగు తినకుండా ఉండడం మంచిదని ఆయుర్వేదం చెబుతుంది. అయితే, ఇందులో జీలకర్ర కలిపి తింటే త్వరగా జీర్ణమవుతుంది. ముఖ్యంగా జీలకర్ర పొడిని కలిపి తింటే మంచిది.

# యూపీఐ లిమిట్ రూ.5 లక్షలకు పెంపు..

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా సెక్యూరిటీల మార్కెట్లో చెల్లింపులు చేసేందుకు కొత్త వ్యవస్థను తీసుకొస్తామని సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా తెలిపింది. సురక్షితంగా, సమర్థవంతంగా చెల్లింపులు చేసేందుకు, మోసగాళ్ల నుంచి చట్టబద్ధమైన ఆర్థిక ఇంటర్మీడియరీలను వేరు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. యూపీఐ చెల్లింపుల పరిమితిని రూ. 5 లక్షలకు పెంచనున్నట్లు తెలిపింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

ప్రస్తుతం దేశీయ డిజిటల్ చెల్లింపుల్లో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)దే అగ్రస్థానం. నిత్యం కోట్లల్లో ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెట్టేందుకు సైతం యూపీఐ అనుమతించారు. అయితే, యూపీఐ



ద్వారా మోసాలు పెరుగుతున్న క్రమంలో సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. సెక్యూరిటీల మార్కెట్‌లో చెల్లింపులు సురక్షితంగా, సమర్థవంతంగా ఉండేందుకు, మోసగాళ్ల నుంచి ఇంటర్మీడియరీలను వేరు చేసేందుకు కొత్త వ్యవస్థను తీసుకొస్తామని తెలిపింది. తమ వద్ద నమోదు చేసుకున్న ఆర్థిక ఇంటర్మీడియరీల కోసం ప్రత్యేక యూపీఐ అడ్రస్ రూపొందించాలనుకుంటున్నట్లు తెలిపింది. ఇలా చేయడం ద్వారా ఇన్వెస్టర్లు నమోదిత కంపెనీలకు మాత్రమే చెల్లిస్తున్నామని సులభంగా నిర్ధారించుకునేందుకు అవకాశం లభిస్తుందని సెబీ తెలిపింది. క్యాపిటల్ మార్కెట్ ట్రాన్సాక్షన్ల కోసం యూపీఐ పేమెంట్ల పరిమితిని రోజుకు రూ. 5 లక్షలకు పెంచాలనుకుంటున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం ఈ పరిమితి రోజుకు రూ. 2 లక్షలుగా ఉంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో చర్చలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. ఈ ప్రతిపాదనలపై సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది. ఫిబ్రవరి 21వ తేదీలోగా ప్రజల నుంచి అభిప్రాయాలు కోరింది.

మార్కెట్లో చెల్లింపులకు యూపీఐ విధానాన్ని 2019 లో తొలిసారి అందుబాటులోకి తీసుకొచ్చింది సెబీ. అయితే, యూపీఐ చెల్లింపుల ద్వారా మోసాలు ఎక్కువయ్యాయి. పలు నమోదు కాని కంపెనీలు ఇన్వెస్టర్లను తప్పుదారి పట్టించి, మోసపూరితంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుర్తించింది. ఈ సమస్య రోజు రోజుకు పెరుగుతుండడంతో పరిష్కరించేందుకు ప్రతి నమోదిత ఇంటర్మీడియరీ కోసం ప్రత్యేక ఆల్ఫాన్యూమరిక్ యూపీఐ ఐడీ రూపొందించాలని సెబీ ప్రతిపాదించింది. సరైన ఇంటర్మీడియరీకే యూపీఐ పేమెంట్లు చేరినట్లు నిర్ధారించుకునేందుకు వీలుపడుతుందని తెలిపింది. నిర్ధారణ కోసం పచ్చ రంగు త్రికోణాకారంలో, థమ్స్ అప్ చిహ్నాన్ని పంపుతారు. ఇలా త్రికోణాకారం, థమ్స్ అప్ గుర్తులు రాలేదంటే అనధికార సంస్థకు చెల్లింపులు చేసినట్లు నిర్ధారించుకోవాల్సి ఉంటుంది.

# నెలకు ఈఎంఐ ఎంత కట్టాలి..?

దాదాపుగా దేశంలోని అన్ని ప్రముఖ బ్యాంకులు లోన్లు ఆఫర్ చేస్తుంటాయి. ఇప్పుడు చిన్న చిన్న అవసరాలకు కూడా బ్యాంకుల్లో లోన్ల కోసం చూస్తున్నారన్న సంగతి తెలిసిందే. అయితే పర్సనల్ లోన్లు, కార్ లోన్లు, ఎడ్యుకేషనల్ లోన్లు, హోం లోన్లు ఇలా చాలానే ఉంటాయి. ఇప్పుడు దేశంలోని ప్రముఖ బ్యాంకుల్లో లోన్ వడ్డీ రేట్లు, ఈఎంఐల గురించి తెలుసుకుందాం.

ఇటీవలి కాలంలో మన దేశంలో కార్లు కొనుగోలు చేసే వారి సంఖ్య పెరిగిపోయిందని చెప్పొచ్చు. ఎలా అయినా కారు కొనాలనేది కొందరికి అవసరం అయితే.. ఇంకొందరికి లక్ష్యంగా ఉంటుంది. ఇప్పుడు మార్కెట్లో ఏ ఆదాయ వర్గానికి సరిపడా అలా అని వివిధ రకాల మోడళ్ల కార్లు అందుబాటులో ఉన్నాయి. దాదాపుగా అన్ని బ్యాంకులు ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు విరివిగా కార్ లోన్లు ఇవ్వడం వల్ల కూడా కార్లు కొనే వారి సంఖ్య పెరిగిపోయింది. ఎక్కడైనా లోన్ విషయానికి వస్తే క్రెడిట్ స్కోరు కీలక పాత్ర పోషిస్తుందని చెప్పొచ్చు. సాధారణంగానే క్రెడిట్ స్కోరు 700





కంటే ఎక్కువగా ఉంటే లోన్ పొందే సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని చెప్పొచ్చు.

అయితే క్రెడిట్ స్కోరు 750, అంతకంటే ఎక్కువ ఉన్న వారికి లోన్ వడ్డీ రేట్లు కాస్త తక్కువే ఉంటాయి. ఇక లోన్ కాలవ్యవధి 7 సంవత్సరాల వరకు ఉంటుంది. చాలా బ్యాంకులు సాధారణంగా కారు ఆన్- రోడ్ ధరలో 80 నుంచి 90 శాతం వరకు లోన్ ఇస్తుంటాయి. కొన్ని బ్యాంకులైతే కారు విలువపైన 100 శాతం వరకు కూడా ఫైనాన్సింగ్ ఇస్తుంటాయి. అయితే లోన్ వడ్డీ రేట్లు బ్యాంకుల్ని బట్టి మారుతుంటాయి. ఒక్కో దాంట్లో ఒక్కో విధంగా ఉంటాయని చెప్పొచ్చు.

అందుకే బ్యాంకుల్లో లోన్ తీసుకునే ముందు వడ్డీ రేట్లతో పాటుగా ప్రాసెసింగ్ ఫీజులు, రీపేమెంట్ ఛార్జీలు, ఇతర ఛార్జీల గురించి తెలుసుకోవాలి. ఇప్పుడు కార్ లోన్లపై వడ్డీ రేట్లు ఏ బ్యాంకులో ఏ విధంగా ఉన్నాయి. ఇంకా ప్రతి రూ. లక్ష లోన్‌పై 7 సంవత్సరాల వ్యవధికి ఈఎంఐ ఎలా ఉందో తెలుసుకుందాం.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 9.10 శాతం నుంచి వడ్డీ రేట్లు ప్రారంభం అవుతున్నాయి. ఇక్కడ ప్రతి రూ. లక్ష లోన్‌పై రూ. 1614 ఈఎంఐ పడుతుంది. ఐసీఐసీఐ బ్యాంకులో కూడా 9.10 శాతం నుంచే ప్రారంభం అవుతున్నాయి. ఇక్కడ కూడా ఈఎంఐ రూ. 1614 గా ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో వడ్డీ రేట్లు 9.40 శాతం నుంచి మొదలవుతున్నాయి. ఇక్కడ ఈఎంఐ రూ. 1629గా ఉంది. యాక్సిస్ బ్యాంకులో 9.30 శాతం నుంచి వడ్డీ రేట్లు షురూ అవుతున్నాయి. ఇక్కడ కూడా 9.30 శాతం వడ్డీ రేట్లు ఉండగా.. ఈఎంఐ రూ. 1624గా ఉంది.

కోటక్ మహీంద్రా బ్యాంకులో 7.70 శాతం నుంచి వడ్డీ రేట్లు మొదలవుతున్నాయి. ఇక్కడ ఈఎంఐ రూ. 1544 గా ఉంది. కెనరా బ్యాంకు

> **క్రెడిట్ స్కోరు 750, అంతకం టే ఎక్కువ ఉన్న వారికి లోన్ వడ్డీ రేట్లు కాస్త తక్కువే ఉంటాయి. ఇక లోన్ కాలవ్యవధి 7 సంవత్సరాల వరకు ఉంటుంది.**

8.70 శాతం నుంచి ప్రారంభం అవుతున్నాయి. ఇక్కడ ఈఎంఐ రూ. 1594 గా ఉంది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, యూనియన్ బ్యాంకులో వడ్డీ రేట్లు రేట్లు 8.70 శాతంగానే ఉన్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకులో 8.75 శాతం నుంచి వడ్డీ రేట్లు ప్రారంభమవుతున్నాయి. ఈఎంఐ రూ. 1596 గా ఉంది.

# రూ.12 లక్షల వరకు నో ట్యాక్స్..

వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు భారీ ఉపశమనం కల్పిస్తూ రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు కల్పించింది కేంద్రం. ఈ మేరకు బడ్జెట్లో ప్రకటన చేశారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. కొత్త పన్ను విధానాన్ని మరింత ఉన్నతీకరించేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి చైర్మన్ రవి అగర్వాల్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. 90 శాతానికిపైగా పన్ను చెల్లింపుదారులు కొత్త పన్ను విధానంలోకి మారిపోతారని అంచనా వేశారు. ఇప్పటికే పాత పన్ను విధానం నుంచి కొత్త విధానంలోకి 75 శాతం మంది ట్యాక్స్ పేయర్లు మారిపోయారని తెలిపారు.

'కొత్త పన్ను విధానంలో ఎలాంటి తగ్గింపులు, మినహాయింపులు ఉండవు. దీంతో ట్యాక్స్ నిపుణుల అవసరం లేకుండానే ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసుకోవచ్చు. సాధారణ పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయం వెల్లడించేందుకు ఎక్కువగా కష్టపడాల్సిన పని లేదు. ఐటీఆర్- 1 ఫామ్ ద్వారా ముందుగానే వారి ఆదాయ వివరాలు, టీడీఎస్ వంటివి నమోదై ఉంటాయి.' అని సీబీడీటీ ఛైర్మన్ రవి అగర్వాల్ తెలిపారు.

గత సంవత్సరం 90 వేల మంది ట్యాక్స్ పేయర్లు తప్పుడు లేదా బోగస్ మినహాయింపులు క్లెయిమ్ చేస్తూ రిటర్నులు దాఖలు చేశారని రవి అగర్వాల్ తెలిపారు. ఆ తర్వాత సవరించిన రిటర్నులు సమర్పిం చి రూ.1000 కోట్ల వరకు పన్ను చెల్లించా రని పేర్కొన్నారు. 90 లక్షల మంది ఐటీఆర్-యూ (అప్‌డేటెడ్ ఐటీఆర్)లు సమర్పించడంతో ప్రభుత్వానికి రూ.8500 కోట్లు పన్నులు వచ్చాయన్నారు.

ఆర్టిఫిషియ ల్ ఇంటెలిజెన్స్ ద్వారా హ్యూమన్ ఇంటెలి జెన్స్ వినియోగించడం ద్వారా వివిధ రకాల డేటాను ఎలక్ట్రానిక్ పద్ధతిలో విశ్లేషించడం ద్వారా ఐటీ శాఖ పన్ను చెల్లింపుదారుల పూర్తి సమచారాన్ని సేకరిస్తున్నట్లు చెప్పారు.

బోగస్ తగ్గింపు క్లెయిమ్‌లతో ఐటీ రిటర్నులు దాఖలు చేసేందుకు ప్రయత్నిస్తే దొరికిపోతారని హెచ్చరించారు సీబీడీటీ ఛైర్మన్ రవి అగర్వాల్. సరైన వివరాలు నమోదు చేయాలన్నారు. ఇప్పటికే చాలా మంది సరైన వివరాలు నమోదు చేస్తున్నారని, దీంతో ఎక్కువ మంది ఐటీ రిటర్నులను స్క్రూటినీ చేయాల్సిన అవసరం రావడం లేదని తెలిపారు. ఏఐ సహా అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్నట్లు నొక్కి చెప్పారు. ట్యాక్స్ పేయర్లు జాగ్రత్తగా అన్ని ఆదాయాల వివరాలు వెల్లడించాలన్నారు.

# ఒక్క కారణంతో సెన్సెక్స్ 700 డౌన్..!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు మన మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ఇవాళ సెన్సెక్స్ ఏకంగా 700 పాయింట్ల వరకు కోల్పోయింది. దలాల్ స్ట్రీట్‌పై ప్రభావం చూపిన అంశాలను ఓసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఈ వారాన్ని దేశీయ స్టాక్ మార్కెట్లో నష్టాలతో ప్రారంభించాయి. కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత తొలిరోజు ట్రేడింగ్ అనుకూలంగా ఉంటుందని అంతా భావించినా ట్రంప్ రూపంలో పిడుగుపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ పాలసీ ప్రకటించిన క్రమంలో అది వివిధ దేశాల మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అనిశ్చితి నెలకొంది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో దేశీయ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు భారీగా పడిపోయాయి. ఒక దశలో సెన్సెక్స్ 700 పాయింట్లకుపైగా నష్టపోయింది.

బడ్జెట్ రోజు శనివారం ట్రేడింగ్ సెషన్‌లో 77,506 వద్ద ముగిసిన సెన్సెక్స్ సోమవారం నాటి ట్రేడింగ్‌లో 77,064 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టింది. ఆ తర్వాత 76,756 కనిష్ఠ స్థాయని తాకింది. ఆ తర్వాత మధ్యాహ్నం 1.30 గంటల సమయం కాస్త కోలుకుని సెన్సెక్స్ 350 పాయింట్ల నష్టంతో 77 వేల 156 వద్ద ట్రేడింగ్ అవుతోంది. అలాగే నిఫ్టీ 50 ఇండెక్స్ 143 పాయింట్లు కోల్పోయి 23,338 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ బ్యాంక్స్ ఇండెక్స్ 0.59 శాతం నష్టపోగా నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 1.27 శాతం నష్టపోయింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. కెనడా, మెక్సికో, చైనాలపై సుంకాలు పెంచుతున్నట్లు ప్రకటించారు. దీంతో వాణిజ్య యుద్ధం తప్పదన్న సంకేతాలు వస్తున్నాయి. అది అంతర్జాతీయ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపించింది. ఆసియా మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. జపాన్ నిక్కీ, కొరియా కోస్పి 3 శాతానికిపైగా నష్టపోయాయి. మరోవైపు.. భారత రూపాయి మారకం విలువ తొలిసారి రూ.87 మార్క్ దాటింది. ట్రంప్ టారిఫ్ పాలసీతో డాలర్ బలపడడంతో రూపాయి విలువ పడిపోయింది. వీటితో పాటుగా విదేశీ పెట్టుబడిదారులు తమ నిధులను దేశీయ మార్కెట్ల నుంచి మళ్లిస్తుండడమూ ఒక కారణంగా తెలుస్తోంది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీలో బజాజ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం, విప్రో, ఐచర్ మోటార్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు సగటున 2.50 శాతం లాభంతో కొనసాగుతున్నాయి. అయితే, లార్సెన్, ఓఎన్‌జీసీ, భారత్ ఎలక్ట్రానిక్స్, బీపీసీఎల్, కోల్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా మోటార్స్, వంటి ప్రధాన కంపెనీల షేర్లు 3 శాతానికిపైగా నష్టాల్లో ట్రేడవుతున్నాయి.

# దేశం గొప్పగా మారాలంటే.. భారం మోయాల్సిందే..

ముందునుంచీ చెప్పినట్టుగానే పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాలతోపాటు చైనాపైనా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల కొరడా ఝుళిపించారు. దీర్ఘకాలిక మిత్ర దేశాలైన కెనడా, మెక్సికోలపై ఆయన భారీగా పన్నులు విధించారు. ఆ రెండు దేశాల నుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం.. చైనా నుంచి దిగుమతి అయ్యే అన్ని ఉత్పత్తులపై 10 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేసి.. మరో వాణిజ్య యుద్ధానికి తెరతీశారు.



మరోసారి వాణిజ్య యుద్ధానికి డొనాల్డ్ ట్రంప్ తెరలేపడంతో అటు ప్రపంచ దేశాలతో పాటు అమెరికన్లు ఆందోళనకు గురవుతున్నారు. మిత్రదేశాలైన కెనడా, మెక్సికోతో పాటు చైనాలపై భారీగా దిగుమతి సుంకాలను విధిస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ట్రంప్ నిర్ణయం ప్రతీకార చర్యలకు కారణమవడంతోపాటు ధరలు కూడా పెరిగే ప్రమాదముందనే ఆందోళన నెలకుంది. ఈ నేపథ్యంలో స్పందించిన అమెరికా అధ్యక్షుడు.. దేశం గొప్పగా మారాలంటే.. దిగుమతి సుంకాల పెంపుదల భారం మోయాల్సిందేనని అమెరికన్లకు తేల్చిచెప్పారు. వాణిజ్య భాగస్వామ్య దేశాలపై సుంకాల పెంపుతో పౌరులు ఆర్థిక భారం మోయాల్సి రావచ్చన్నారు. అయితే, ఈ విషయంలో తప్పక ప్రతిఫలం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత దిగుమతి సుంకాల పెంపు తప్పదని ట్రంప్ స్పష్టం చేశారు. వాణిజ్య లోటు ఉన్న దేశాలపై సుంకాలు విధిస్తానని చెబుతూ వస్తున్నారు. ఈ క్రమంలో కెనడా, మెక్సికో దిగుమతులపై 25 శాతం, చైనాపై 10 శాతం పన్నులను విధిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. అమెరికన్లను రక్షించాల్సిన అవసరం ఉందన్న ట్రంప్.. అధ్యక్షుడిగా పౌరులందరికీ భద్రత కల్పించడం తన బాధ్యత అని తెలిపారు. అక్రమ వలసదారులను, డ్రగ్స్‌ను దేశ సరిహద్దుల్లోకి రాకుండా తరమికొడతానని ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చానని, దానికి తాను కట్టుబడి ఉన్నానని చెప్పారు.

అటు, ట్రంప్ నిర్ణయంపై కెనడా, మెక్సీలు తీవ్రంగా స్పందించారు. ఆ దేశాలు ప్రతీకార చర్యలకు ఉపక్రమించాయి. ఇందులో భాగంగా 155 బిలియన్ కెనడియన్ డాలర్ల విలువైన అగ్రరాజ్యం దిగుమతులపై 25 శాతం సుంకం విధిస్తునట్లు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రకటించారు. మెక్సికో సైతం అదే దారిలో వెళ్తోంది. తాము కూడా అమెరికా దిగుమతులపై సుంకాలు విధిస్తామని ఆ దేశ అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ ప్రకటించారు. దీంతో అమెరికన్లపై మరింత భారం పడొచ్చని ట్రంప్ పేర్కొన్నారు.

మరోవైపు, అమెరికాపై వరల్డ్ ట్రేడ్ సెంటర్ (డబ్ల్యూటీవో)లో ఫిర్యాదు చేస్తామని చైనా ప్రకటించింది. అయితే, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చర్యతో అక్రమ వలసలు, ఫెంటానిల్ రవాణా కట్టడి అవకాశాలు ఏమేరకు ఉంటాయనే విషయం అటుంచితే.. ద్రవ్యోల్బణం పెరిగే ముప్పు మాత్రం అధికంగా ఉందని సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇవి అమెరికా పౌరులను మరింత ఇబ్బందులకు గురిచేస్తాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే అన్నింటికి సిద్ధంగా ఉండాలని ట్రంప్ సంకేతాలు ఇచ్చారు.

# కుంభమేళా తొక్కిసలాట పిల్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు..



ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా తొక్కిసలాట ఘటనలో 30 మంది మృతి చెందగా.. మరో 60 మంది భక్తులు తీవ్ర గాయాలపాలైన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ ఘటనకు సంబంధించిన యూపీ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ఓ న్యాయవాది వేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించింది. కుంభమేళా తొక్కిసలాట ఘటన దురదృష్టకరం అని, ఆందోళన కల్గించే అంశమని చెబుతూ నే.. పిటిషనర్‌ను అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఫిబ్రవరి 29వ తేదీ మౌని అమావాస్య రోజు వేకువజామున తొక్కిసలాట జరిగిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ ఘటనలో మొత్తం 30 మంది భక్తులు ప్రాణాలు కోల్పోగా.. మరో 60 మంది తీవ్రంగా గాయపడినట్లు యూపీ సర్కారు వెల్లడించింది. అయితే ఈ ఘటనకు కారణం యూపీ ప్రభుత్వ అధికారులే అంటూ ఓ న్యాయవాది సుప్రీం కోర్టులో పిల్ వేశారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. ఆ పిల్‌ను తిరస్కరించింది. ఈ ఘటనపై అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలంటూ పిటిషనర్‌కు సూచించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ఫిబ్రవరి 29వ తేదీన మౌని అమావాస్య సందర్భంగా.. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు తరలి వచ్చారు. వేకువజాము నుంచే త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు కుప్పలు తెప్పలుగా వెళ్లారు. అయితే చీకటిగా ఉండడం, చెత్త డబ్బాలు అడ్డుగా ఉండడంతో అవి కనిపించక కొంత మంది భక్తులు కింద పడిపోయారు. అది గమనించికుండా వెళ్లి మరికొంత మంది భక్తులు వారిపై పడగా.. తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో మొత్తం 30 మంది భక్తులు ప్రాణాలు కోల్పోగా.. మరో 60 మందికి పైగా ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. అయితే ఈ ఘటనకు కారణం ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వమేనని.. సర్కారు అధికారులే దీనిపై బాధ్యత వహించాలంటూ విశాల్ తివారీ అనే న్యాయవాది సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా రాష్ట్రాలకు స్పష్టమైన, విధాన పరమైన మార్గదర్శకాలు ఇవ్వాలంటూ కోరారు. అలాగే భక్తుల భద్రత ప్రమాదంలో పడకుండా ఉండేందుకు వీఐపీ ట్రీట్‌మెంట్‌ను రద్దు చేయాలని సూచించారు.

తాజాగా దీనిపై స్పందించిన సుప్రీం కోర్టు ఈరోజు విచారణ చేపట్టింది. ఈక్రమంలోనే ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈఘటనపై ఇప్పటికే జ్యూడీషియల్ దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. ఇలాంటి ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యమే హైకోర్టులో కూడా దాఖలు అయిందని వివరించారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు కుంభమేళా తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని.. ఆందోళన కల్గించే అంశమని చెప్పుకొచ్చింది. ఈక్రమంలోనే ఈ పిల్‌ను తిరస్కరించి.. పిటిషనర్‌ను అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది.

# సీఈసీకి బీజేపీ ఆఫరిచ్చింది..

> **ఈ నెలాఖరుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పదవీ విరమణ పొందబోతున్నారని.. ఆయనకు బీజేపీ ఏదో ఆఫర్ ఇచ్చే ఉంటుందంటూ వివరించారు. రాష్ట్రపతి పదవినో, గవర్నర్ పదవినో కట్టబెడతానని చెప్పడం వల్లే ఆయన పదవులపై ఆశతో దేశ ప్రజస్వామ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తున్నారంటూ ఆరోపించారు. ఇప్పటికైనా సీఈసీ రాజీవ్ కుమార్ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కకు పెట్టి.. ఎన్నికలను న్యాయబద్ధంగా నిర్వహించాలని కోరుతున్నానంటూ కేజ్రీవాల్ చెప్పుకొచ్చారు.**



నిర్వహించబోతున్నారు. అయితే ప్రచార కార్యక్రమాలు నేటితోనే ముగిసిపోతుండగా.. ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ బీజేపీతో పాటు సీఈసీపై ఘాటు విమర్శలు చేశారు. భారతీయ జనతా పార్టీ ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు ఏదో పదవి ఇస్తానని హామీ ఇచ్చిందని.. అందుకే ఆయన బీజేపీ చేసే గుండాయిజంపై నోరు మెదపకుండా, చర్యలు తీసుకోకుండా ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారంటూ ఆరోపించారు. మరో రెండు రోజుల్లోనే దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈక్రమంలోనే ప్రధాన పార్టీలన్నీ పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ఓటర్లను ఆకర్షించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నాయి. నేడే ప్రచార కార్యక్రమాలు ముగిసిపోతుండడంతో.. ఢిల్లీ వ్యాప్తంగా అన్ని పార్టీల వాళ్లు సభలు, ర్యాలీలు నిర్వహించుకుంటూ ఇతర పార్టీలపై దుమ్మెత్తి పోస్తున్నారు. అయితే తాజాగా ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ షాకింగ్ కామెంట్లు చేశారు. బీజేపీ ఆఫర్లకు లొంగిన ప్రధాన ఎన్నికల కమిషనర్.. దేశ ప్రజాస్వామ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.

ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. అయితే నేటితో ప్రచార కార్యక్రమాలు ముగిసిపోతుండగా.. చివరి రోజు అన్ని పార్టీల నేతలు ప్రచారాలతో ఢిల్లీని హోరెత్తిస్తున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ సైతం.. ప్రధాన ప్రతిపక్షమైన బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేస్తూ ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డారు. కేవలం బీజేపీపైనే కాకుండా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌పై కూడా ఘాటు విమర్శలు చేశారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ముందు ఈసీ లొంగిపోవడం చూస్తుంటే స్వతంత్ర సంస్థ ఉనికి పూర్తిగా కోల్పోయినట్లు తెలుస్తుందంటూ కేజ్రీవాల్ అన్నారు. ఈ నెలాఖరుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పదవీ విరమణ పొందబోతున్నారని.. ఆయనకు బీజేపీ ఏదో ఆఫర్ ఇచ్చే

> **కేవలం బీజేపీపైనే కాకుండా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌పై కూడా ఘాటు విమర్శలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ముందు ఈసీ లొంగిపోవడం చూస్తుంటే స్వతంత్ర సంస్థ ఉనికి పూర్తిగా కోల్పోయినట్లు తెలుస్తుందంటూ కేజ్రీవాల్ అన్నారు. ఈ నెలాఖరుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పదవీ విరమణ పొందబోతున్నారని.. ఆయనకు బీజేపీ ఏదో ఆఫర్ ఇచ్చే ఉంటుందంటూ వివరించారు.**

ఉంటుందంటూ వివరించారు. రాష్ట్రపతి పదవినో, గవర్నర్ పదవినో కట్టబెడతానని చెప్పడం వల్లే ఆయన పదవులపై ఆశతో దేశ ప్రజస్వామ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తున్నారంటూ ఆరోపించారు.

ఇప్పటికైనా సీఈసీ రాజీవ్ కుమార్ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కకు పెట్టి.. ఎన్నికలను న్యాయబద్ధంగా నిర్వహించాలని కోరుతున్నానంటూ కేజ్రీవాల్ చెప్పుకొచ్చారు. మరో రెండు రోజుల్లోనే ఎన్నికలు ఉండనుండగా.. బీజేపీ గూండాలు ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని అనేక దాడులు చేస్తోందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇంత జరుగుతున్నా ఢిల్లీ పోలీసులు సైతం చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ఓవైపు ఢిల్లీ ప్రజల అభివృద్ధి కోసం తాము అనేక పథకాలు తీసుకు వస్తుంటే.. బీజేపీ మాత్రం గొడవలు సృష్టించేందుకు గూండాలను పంపుతోందని ఆరోపించారు. అలాగే ఓటింగ్ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు తమ నేతలకు స్పై కెమెరాలు ఇస్తున్నామని కూడా కేజ్రీవాల్ ప్రకటించారు. ప్రజలు ఈ విషయాలన్నింటిని దృష్టిలో ఉంచుకుని.. ఎవరి వల్ల ఢిల్లీకి మంచి జరుగుతుందో బేరీజు వేసుకుని మరీ ఓట్లు వేయాలని వివరించారు.

# ఒకే ప్రశ్న ట్రెండింగ్‌లో ఉందిగా..



సందీప్ కిషన్ మజాకా చిత్రం ఫిబ్రవరి చివరి వారంలో రిలీజ్ అవుతున్న సంగతి తెలిసిందే. మామూలుగా అయితే ఒక వారం ముందే రిలీజ్ కావాల్సింది. కానీ కొన్ని కారణాల వల్ల సినిమాను ఓ వారం వాయిదా వేశారు. అలా ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 26న తీసుకు వచ్చేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు. ప్రమోషన్స్‌లో భాగంగా సందీప్ కిషన్ ట్విట్టర్‌లో చాటింగ్ సెషన్‌ను ప్రారంభించాడు. ఇందులో ఓ ప్రశ్నే ఎక్కువగా ట్రెండ్ అవుతోందంటూ సందీప్ కిషన్ అన్నాడు.

సందీప్ కిషన్ ప్రస్తుతం మజాకా సినిమాను ప్రమోట్ చేసుకునే పనిలో ఉన్నాడు. మామూలుగా అయితే ఈ చిత్రం ఫిబ్రవరి 21న రిలీజ్ కావాల్సింది. కానీ అనుకోని కారణాల వల్ల ఓ వారం రోజులకు వాయిదా వేశారు. అలా ఈ చిత్రం ఫిబ్రవరి 26న రిలీజ్ చేసేందుకు మేకర్లు ప్లాన్ చేశారు. ప్రస్తుతం మాజాకా నుంచి ఓ మెలోడీయస్ సాంగ్‌ను రిలీజ్ చేసేందుకు రెడీగా ఉన్నారు. ఈ సాంగ్ ప్రమోషన్స్‌లో భాగంగా సందీప్ కిషన్ తన ఫాలోవర్లతో ముచ్చట్లు పెట్టేందుకు సిద్ధమయ్యాడు.

ట్విట్టర్‌లో మజాకాను ట్రెండ్ చేసే క్రమంలో ఈ చిట్ చాట్ సెషన్‌ను స్టార్ చేశాడు. ఇందులో ఒకే ప్రశ్న పదే పదే అడుగుతున్నారని, అదే ప్రశ్న ట్రెండింగ్‌లో ఉందని అన్నాడు. అయితే ఆ ప్రశ్న ఏంటి? అని చాలా మంది చర్చించుకుంటున్నారు. ఆ ప్రశ్నకు సమాధానం ఎందుకు చెప్పడం లేదని ఇంకొందరు మాట్లాడుకుంటున్నారు. ఇక ఇది కాంట్రవర్సీకి దారి తీసే ప్రశ్న అని తెలిసే సందీప్ కిషన్ సైలెంట్‌గా టాపిక్ డైవర్ట్ చేసి ఉంటాడనిపిస్తోంది.

మజాకా గురించి అడిగిన ప్రశ్నలకు, ఇతర హీరోల గురించి అడిగిన వాటికి సమాధానం చెబుతూ వెళ్తున్నాడు. కానీ ఆ ఒక్క ట్రెండింగ్ ప్రశ్నకు మాత్రం సందీప్ కిషన్ ఆన్సర్ ఇవ్వడం లేదు. దీంతో కొంత మంది కావాలనే సందీప్ కిషన్‌ను ట్యాగ్ చేస్తూ ఆ ప్రశ్నకు ఆన్సర్ చెప్పు అన్నా అంటూ ట్వీట్లు పెడుతున్నారు. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో శివ చెర్రీ అనే వ్యక్తిని నెటిజన్లు దారుణంగా ట్రోలింగ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇతగాడిని సందీప్ కిషన్ గతంలో కొట్టాడట. ఆ విషయాన్ని బయటకు తీసి అతడ్ని ట్రోల్ చేస్తూ ఉంటారు. ఇక ఇదే విషయాన్ని ఇప్పుడు సందీప్ కిషన్‌ను కూడా అడిగి ఉంటారు. అతడ్ని ఎందుకు కొట్టావ్ అన్నా.. ఏం జరిగింది అన్నా అని అడుగుతుంటే సందీప్ కిషన్ ఇలా రియాక్ట్ అయి ఉంటాడు.

ఎందుకు కొట్టావ్? అన్నా.. అసలు మ్యాటర్ ఏంటి? అంటూ ఇలా చాలా మంది అల్లు అర్జున్ ఫ్యాన్స్ అయితే కామెంట్లు పెడుతున్నారు. అసలు ఈ వివాదం ఏంటి? నిజంగానే గొడవ జరిగిందా? అని సోషల్ మీడియాలో చర్చలు అయితే జరుగుతున్నాయి. సందీప్ కిషన్ ప్రస్తుతం మజాకా మూవీని ప్రమోట్ చేసుకుంటున్నాడు. ఆ తరువాత విజయ్ తనయుడు జాసన్ విజయ్ దర్శకత్వంలో రావాల్సిన మూవీని కంప్లీట్ చేస్తాడనిపిస్తోంది.



# బాక్సాఫీస్ వద్ద మామా అల్లుళ్ల జోరు..

టాలీవుడ్‌లో సీనియర్ హీరో వెంకటేష్, యంగ్ హీరో నాగచైతన్యల టైం స్టార్ట్ అయినట్లు కనిపిస్తోంది. గత కొంతకాలంగా సాలిడ్ హిట్టు కోసం గట్టిగా ట్రై చేస్తున్న వీరిద్దరూ.. ఒకేసారి విజయాల బాట పట్టారు. ఇప్పటికే సక్సెస్ ఫుల్ గా ఓటీటీలో ఎంట్రీ ఇచ్చిన మామా అల్లుళ్ళు.. ఇప్పుడు బాక్సాఫీస్ దగ్గర డామినేషన్ చూపిస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' 'తండేల్' సినిమాలతో బ్యాక్ టూ బ్యాక్ బ్లాక్ బస్టర్లు అందుకున్నారు.

కొత్త ఏడాదిలో అక్కినేని, దగ్గుబాటి హీరోల సందడి మొదలైంది. బాక్సాఫీస్ దగ్గర మామా అల్లుళ్ళ జోరు కనిపిస్తోంది. చాలా కాలంగా సరైన బ్లాక్ బస్టర్ కోసం కష్టపడుతున్న విక్టరీ వెంకటేష్, యువ సామ్రాట్ నాగచైతన్య.. నెల రోజుల గ్యాప్ లో ఒకరి తర్వాత మరొకరు సక్సెస్ ట్రాక్ ఎక్కారు. ముందుగా మామ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో సంక్రాంతి పండక్కి హిట్టు కొడితే.. ఆ తర్వాత అల్లుడు ప్రేమికుల రోజుకు వారం రోజుల ముందే 'తండేల్' చిత్రంతో హిట్టు కొట్టారు. ఇద్దరూ తమ కెరీర్ లోనే అతి పెద్ద విజయాలను నమోదు చేసారు.

వెంకటేష్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ క్రైమ్ కామెడీ ఫిలిం 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు బ్యానర్ లో రూపొందిన ఈ సినిమా పొంగల్ కానుకగా జనవరి 14న రిలీజ్ అయింది. లాస్ట్ ఇయర్ 'సైంధవ్'తో డిజాస్టర్ అందుకున్న వెంకీమామ.. ఈసారి ఫెస్టివల్ సీజన్ లో వసూళ్ల వర్షం కురిపించారు. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా రూ. 300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీంతో మూడు వందల కోట్ల క్లబ్ లో చేరిన ఫస్ట్ టాలీవుడ్ సీనియర్ హీరోగా వెంకీమామ నిలిచారు. మరోవైపు వెంకీ మేనల్లుడు, అక్కినేని వారసుడు నాగచైతన్య కూడా తాజాగా 'తండేల్' సినిమాతో సక్సెస్ సాధించారు. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ ప్రజెంట్స్ లో బన్నీ వాసు నిర్మించారు. ఫిబ్రవరి 7న థియేటర్లలో రిలీజైన ఈ మూవీ సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. రెండు రోజుల్లోనే నలభై కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు సాధించింది. ఇది చైతూ కెరీర్ లోనే హయ్యెస్ట్ కలెక్షన్స్ రాబట్టిన చిత్రంగా.. ఫస్ట్ 100 కోట్ల క్లబ్ సినిమాగా నిలిచే అవకాశం ఉంది.

నిజానికి చైతన్య హిట్టు కొట్టి మూడేళ్లు గడిపోయింది. 'బంగార్రాజు' తర్వాత వచ్చిన 'థ్యాంక్యూ' 'కస్టడీ' సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. హిందీలో చేసిన 'లాల్ సింగ్ చద్దా' చిత్రం కూడా నిరాశ పరిచింది. ఈసారి ఎలాగైనా సక్సెస్ అందుకోవాలని రెండున్నరేళ్ల పాటు కష్టపడిన నాగచైతన్య.. 'తండేల్' మూవీతో అనుకున్నది సాధించారు. అన్నట్టు వెంకటేష్, చైతూ ఇప్పటికే 'రానా నాయుడు' 'దూత' వెబ్ సిరీస్ లతో ఓటీటీలో అదరగొట్టారు. ఇప్పుడు థియేటర్లలోనూ తమ సత్తా చాటారు. ఇలా మామా అల్లుళ్ళకు వరుసగా విజయాలు దక్కడంతో ఇరు వర్గాల అభిమానులు హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సూపర్ హిట్లు కొట్టాలని కోరుకుంటున్నారు. మరికొందరు అక్కినేని దగ్గుబాటి ఫ్యాన్స్ మాత్రం ఎప్పటిలాగే ఫ్యాన్ వార్స్ చేసుకుంటున్నారు.

# మళ్లీ రీ రిలీజ్‌ల గోల







ఫిబ్రవరి 14న కొత్త చిత్రాలతో పాటుగా పాత సినిమాలు కూడా రీ రిలీజ్ అవుతున్నాయి. కొత్త చిత్రాలే ఇబ్బడి ముబ్బడిగా వచ్చేస్తున్నాయి. బ్రహ్మ ఆనందం, లైలా, ఛావా అంటూ ఇలా కొత్త బొమ్మలు సందడి చేయబోతోన్నాయి. ఈ క్రమంలో పాత సినిమాల్ని కూడా లైన్లోకి దించుతున్నారు. సూర్య సన్నాఫ్ కృష్ణన్, ఆరెంజ్ వంటి వాటిని మళ్లీ రీ రిలీజ్ చేస్తున్నారు. ఇక కృష్ణ అండ్ హిజ్ లీలకు అప్పుడు కరోనా వల్ల థియేట్రికల్ రిలీజ్ ఛాన్స్ దక్కలేదు. దీంతో ఇప్పుడు మళ్లీ థియేటర్లోకి వదలబోతోన్నారు.

ఫిబ్రవరి 14న కొత్త చిత్రాలు చాలానే క్యూలో ఉన్నాయి. విశ్వక్ సేన్ లైలా, బ్రహ్మానందం రాజా గౌతమ్ కాంబోలో తెరకెక్కిన బ్రహ్మ ఆనందం, విక్కీ కౌశల్ రష్మిక జంటగా తీసిన ఛావా చిత్రాలు రాబోతోన్నాయి. వాటితో పాటు ఇంకొన్ని చిన్న చిత్రాలు కూడా రిలీజ్ అవుతున్నాయి. వీటికే థియేటర్లో చాలవేమో అని అనుకుంటూ ఉంటే.. మధ్యలో రీ రిలీజ్‌ల ట్రెండ్ ఎక్కువైంది. ఇప్పుడు మళ్లీ ఈ వాలెంటైన్స్ డేకి రీ రిలీజ్ చిత్రాల లిస్ట్ పెరిగిపోయింది. గత ఏడాది ఆరెంజ్, సూర్య సన్నాఫ్ కృష్ణన్ చిత్రాలను రీ రిలీజ్ చేస్తే ఫుల్లుగా సందడి చేశారు. ఆరెంజ్ సినిమాకు మంచి హైప్ వచ్చింది. ఎన్ని షోలు వస్తే అన్ని షోలు హౌస్ ఫుల్స్ అయ్యాయి. థియేటర్లన్నీ కూడా మ్యూజిక్ కాన్సర్టుల్లా మారిపోయాయి. అదే మాదిరిగా సూర్య సన్నాఫ్ కృష్ణన్ మూవీని కూడా తెలుగు ఆడియెన్స్ ఎక్కువగా సెలెబ్రేట్ చేశారు. ఈ సారి ఈ వాలెంటైన్స్ డేకి మళ్లీ ఈ రెండు చిత్రాలను రీ రిలీజ్ చేస్తున్నారు. కరోనా టైంలో థియేటర్లు లేకపోవడంతో ఓటీటీలోకి వచ్చింది సిద్దు జొన్నలగడ్డ కృష్ణ అండ్ హిజ్ లీల. ఇప్పుడు ఈ మూవీ టైటిల్‌ను మార్చేసి థియేటర్లోకి వదులుతు న్నారు. ఇది కూడా రీ రిలీజ్‌లో భాగమే. అసలే కొత్త చిత్రాలకు సరైన థియేటర్లు దొరుకుతాయా? లేదా? అని అంతా అనుకుంటున్నారు. ఇలాంటి టైంలో ఇలా రీ రిలీజ్‌లు వచ్చి పడుతున్నాయి.

# సునీల్ చెప్పిన స్పెయిన్-పాకిస్థానీ స్టోరీ బాగుందే



సునీల్ తాజాగా పుష్ప 2 థాంక్స్ మీట్‌లో చెప్పిన కథ అందరినీ ఆకట్టుకుంటోంది. గుడ్ బ్యాడ్ అగ్లీ షూటింగ్ కోసం స్పెయిన్ వెళ్లినప్పుడు ఈ ఘటన జరిగింది. అక్కడ రాత్రి అయితే తినడానికి ఏమీ దొరకవట. ఇక రాత్రి పూట అలా ఫుడ్ కోసం వెళ్తుంటే.. కబాబ్ పాయింట్ కనిపించిందట. కబాబ్ అంటే ఇండియన్ వాళ్లదే అయి ఉంటుందని వెళ్లాడట. అది పాకిస్థాన్ వాళ్లది. అక్కడి వాళ్లు తనను చూసి పుష్ప ఇంటర్వెల్ సీన్ ప్లే చేశారట. ఇది నువ్వే కదా అని అడిగి గుర్తు పట్టారట.

పుష్ప 2 థాంక్స్ మీట్‌లో సునీల్ ఓ స్టోరీని చెప్పాడు. అధిక్ రవిచంద్రన్, అజిత్ కాంబోలో గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీ వస్తోంది. ఈ చిత్రంలో సునీల్ కూడా ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ కోసం స్పెయిన్‌కు వెళ్లారట. అక్కడ మామూలుగానే రాత్రి 10 అయితే అంతా క్లోజ్ అవుతుందట. తినడానికి కూడా ఏం దొరకదంట. ఇక పెట్రోల్ బంక్ దగ్గరకు వెళ్లినప్పుడు అక్కడి స్టోర్‌లో ఏది దొరికితే అది తీసుకుందామని అనుకున్నాడట. కానీ అప్పటికే టైం అయిపోవడంతో క్లోజ్డ్ అని చెప్పిందట. అలా డైరెక్షన్ టీంతో పాటుగా వెళ్లి చుట్టూ పక్కల ఏమైనా దొరుకుతుందేమో అని చూశారట. దగ్గర్లో ఓ కబాబ్ పాయింట్ కనిపించిందట. కబాబ్ అంటే ఇండియన్ అయి ఉంటారని అనుకున్నాడట. కానీ అది పాకిస్థాన్ వాళ్లదట. తాను వెళ్లి కారు దిగగానే.. అందులోంచి ఓ వ్యక్తి లోపలకు వెళ్లి ఫోన్ తీసి పుష్ప ఇంటర్వెల్ సీన్ పెట్టాడట. అందులో ఉంది నువ్వే కదా? అని తనని అడిగాడట. వెంటనే అక్కడ లభించే వెరైటీస్ అన్నీ వండి అందరికీ పెట్టాడట.

ఇక అందరూ ఫుడ్ తింటుంటే.. తాను మాత్రం పాకిస్తాన్‌లో ఉన్న తన ఫ్యామిలీ మెంబర్లకు వీడియో కాల్ చేసి చూపించాడట. వాళ్లంతా తనను గుర్తు పట్టి మాట్లాడుతూ ఉన్నారట. కానీ వారి భాషేమో తనకు అర్థం కావడం లేదు.. క్యా జీ.. హా జీ.. ఫిర్ మిలేంగే అని మాట్లాడుతున్నాడట. అలా పుష్ప క్రేజ్ పాకిస్థాన్, స్పెయిన్ వరకు వెళ్లిందని సునీల్ చాలా గొప్పగా చెప్పాడు. అల వైకుంఠపురములో తరువాత బన్నీతో సుకుమార్ చేసిన పుష్ప లాంటి పెద్ద చిత్రంలో ఓ కమెడియన్‌కు ఇంత మంచి విలన్ వేషం ఇచ్చిన సుకుమార్‌కు థాంక్స్ అని సునీల్ చెప్పుకొచ్చాడు. ఓ వ్యక్తి బతికి ఉండగానే పునర్జన్మ ఇవ్వడం చాలా గ్రేట్ అని, అది సుకుమార్ వల్లే సాధ్యమైందని, తనకు మంగళం శీను లాంటి నెగెటివ్ రోల్ ఇచ్చినందుకు థాంక్స్ అంటూ సునీల్ చెప్పుకొచ్చాడు.

# థియేటర్‌లో రిలీజ్ చేయమని అడిగా



సిద్దు జొన్నలగడ్డ నటించిన కృష్ణ అండ్ హిజ్ లీల మూవీని ఇట్స్ కాంప్లికేటెడ్ అంటూ మళ్లీ రీ రిలీజ్ చేస్తున్నారు. కరోనా వల్ల అప్పుడు ఓటీటీలోకి వచ్చింది. ఇక ఇప్పుడు వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ చిత్రాన్ని థియేటర్లో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో సిద్దు జొన్నలగడ్డ, రానా అండ్ టీం మీడియాతో ముచ్చటించారు.

సిద్దు జొన్నలగడ్డ, రవికాంత్ పెరెపు కలిసి రాసుకున్న కథ, కథనాలతో కృష్ణ అండ్ హిజ్ లీల మూవీని తీశారు. ఈ మూవీని రానా నిర్మించాడు. అప్పుడు కరోనా వల్ల ఈ చిత్రాన్ని నేరుగా ఓటీటీలో రిలీజ్ చేశారు. ఆ టైటిల్ మీద కూడా అప్పట్లో చర్చలు జరిగాయి. దేవుడి పేరు పెట్టి ఇలాంటి సినిమాలు తీస్తారా? అని అన్నారు. ఇక ఇప్పుడు ఈ మూవీని థియేటర్లో రిలీజ్ చేసేందుకు రానా మళ్లీ నడుం బిగించాడు. సిద్దు జొన్నలగడ్డ అడిగాడని ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ చిత్రాన్ని ఇట్స్ కాంప్లికేటెడ్ అంటూ రీ రిలీజ్ చేస్తున్నారు.

ఈ రీ రిలీజ్ చేసేది డబ్బుల కోసం కాదని సిద్దు క్లారిటీ ఇచ్చాడు. మనం కష్టపడి ఓ పని చేస్తాం.. ఆ పనికి తగ్గ గుర్తింపు రానప్పుడు.. హర్ట్ అవుతాం.. అప్పుడు హర్ట్ అయ్యాను.. ఈ సినిమా థియేటర్లోకి రావాల్సింది కదా అనుకున్నాం.. ఈ మధ్యే నేను ఈ మూవీని రీ రిలీజ్ చేయమని రానాని అడిగాను.. ఆయన ఇలా సెట్ చేశాడు అని సిద్దు జొన్నలగడ్డ చెప్పుకొచ్చాడు. డైరెక్టర్ రవికి ఈ మూవీని రీ రిలీజ్ చేయమని పదే పదే ట్యాగ్ చేస్తూ పోస్టులు వచ్చేవని, అవి నాకు పంపిస్తూ ఉండేవాడు అని సిద్దు తెలిపాడు.

అవును కదా.. ఈ మూవీని రీ రిలీజ్ చేస్తే బాగుంటుంది కదా.. అసలు ఇప్పుడు ఈ మూవీ అందరికీ ఇంకా ఎక్కువగా కనెక్ట్ అవుతుంది కదా అనిపించింది.. అందుకే రానాని రీ రిలీజ్ చేయమని అడిగాను అంటూ సిద్దు చెప్పుకొచ్చాడు. ఈ కథను రవి చెబుతున్నప్పుడు.. ఏంటి? నా కథ నాకే చెబుతున్నాడు.. నా లైఫ్‌లో జరిగింది వీళ్లకు ఎలా తెలుసు అని అనుకుంటూ కథ విన్నాను అంటూ రానా చెప్పుకొచ్చాడు. ఇలాంటి పరిస్థితి అందరికీ వస్తుంది.. ఒకే సారి ఇద్దరమ్మాయిలు నచ్చి ఉంటారు.. ప్రేమలో ఉంటాం.. కానీ ఇవన్నీ బయటకు చెప్పుకోలేదం.. అందుకే ఇలా సినిమాగా తీశామంటూ రానా తెలిపాడు.

# అర్థమిదేనా?



పుష్ప 2 సినిమా థాంక్స్ మీట్ శనివారం నాడు గ్రాండ్‌గా జరిగింది. ఈ మూవీ కోసం పని చేసిన ఆర్టిస్టులు, డిస్ట్రిబ్యూటర్లు, టెక్నికల్ టీం ఇలా అందరూ వచ్చారు. ఇక ఈ మూవీ థాంక్స్ మీట్‌లో కేరళ డిస్ట్రిబ్యూటర్ ముకేష్ ఆర్ మెహతా కూడా మాట్లాడాడు. అసలే ఈ పుష్ప 2 మూవీ కన్నడ, తమిళ, మలయాళీ భాషల్లో నష్టాల్ని మిగిల్చిందని అంటున్నారు. ఏపీలోని కొన్ని ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ కాలేదని అంటుంటారు. ఒక్క నార్త్‌లోనే ఈ మూవీ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. అలా మొత్తంగా ఈ మూవీ అయితే రెండు వేల కోట్ల మార్క్ దాటేసింది.

ఇక థాంక్స్ మీట్‌లో కేరళ డిస్ట్రిబ్యూటర్ మాట్లాడుతూ.. అదిరిపోయే ఓపెనింగ్స్ వచ్చాయని, అక్కడి స్టార్ హీరోలకు కూడా అందని ఓపెనింగ్స్ వచ్చాయని తెలిపాడు. ఇది నాన్ మలయాళీ మూవీ అని, అక్కడి వారికి చాలా కొత్తగా ఉంటుందని, అందుకే కాస్త లేటుగా కనెక్ట్ అయిందన్నట్టుగా మాట్లాడాడు. ఈ మూవీని ప్రస్తుతం డిజిటల్ ప్లాట్ ఫాంలో ఎక్కువ మంది చూస్తున్నారని తెలిపాడు. ఇక త్వరలోనే ఈ మూవీని అక్కడ మళ్లీ త్రీడీ వర్షన్‌లో రిలీజ్ చేస్తామని తెలిపాడు. అంటే పుష్ప 2కి అక్కడ లాభాలు రాలేదని ఇలా పరోక్షంగా చెప్పాడా? అందుకే మళ్లీ త్రీడీ వర్షన్ టాపిక్ తీశాడా? అని అనుకుంటున్నారు. కేరళలో అసలే అల్లు అర్జున్‌కు మాస్ ఫాలోయింగ్ ఉంటుంది. మరి ఈ పుష్ప 2 అక్కడి జనాలకు అంతగా ఎక్కలేదా? అని మాట్లాడుకుంటున్నారు. మరి ఈ త్రీడీ వర్షన్ మీద ఇంత వరకు మైత్రీ మూవీస్ అయితే క్లారిటీ ఇవ్వలేదు. పుష్ప 2 సక్సెస్ క్రెడిట్‌ను బన్నీ పూర్తిగా సుకుమార్‌కే ఇచ్చాడు. కానీ సుక్కు మాత్రం బన్నీ వల్లే పుష్ప మొదలైందని, అసలు తన వద్ద కథ కూడా లేని టైంలో తనను నమ్మాడని, అందుకే ఈ సక్సెస్ పూర్తిగా బన్నీకే చెందుతుందని సుకుమార్ చెప్పుకొచ్చాడు. ఇక చెర్రీ వల్లే ఈ మూవీ పార్టులుగా రెడీ అయిందని అన్నాడు సుకుమార్.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,